www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 83 | గురువారం | 16, జనవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## నిజమైన అర్హులకే పథకాలు దక్కాలి

- రైతుభరోసా తదితర పథకాల అమలు
- 21 నుంచి గ్రామ సభల ద్వారా ఎంపిక
- జిల్లా కలెక్టర్లను ఆదేశించిన సి.ఎస్ శాంతికుమారి



హైదరాబాద్,జనవరి15(వార్త వేదిక సూర్య): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న నాలుగు పథకాలకు సంబంధించిన లబ్దిదారుల జాబితాను ఈనెల 21వ తేదీ నుండి నిర్వహించే గ్రామ సభలలో ఆమోదం పొందాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను ఈనెల 26 వ తేదీన ప్రారంభించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తగు కార్యాచరణపై జిల్లా కలెక్టర్లతో నేడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మిగతా 2లో..

## ఇండియా కూటమిలో మొదలైన లుకలుకలు

- పార్లమెంట్ ఎన్నికల వరకే కూటమి ఒప్పందం
- తరవాత ఎవరిదారి వారిదే అన్న అఖిలేశ్
- అఖిలేశ్ వ్యాఖ్యలను సమర్థించిన తృణమూల్
- అదే తీరులో వ్యాఖ్యానించిన ఎన్సీపి నేత శరద్ పవార్



న్యూఢిల్లీ,జనవరి15(వార్త వేదిక సూర్య): దిల్లీ ఎన్నికల నేపథ్యంలో ఇండియా కూటమిలో భాగమైన కాంగ్రెస్ , ఆమ్‌ఆద్మీ పార్టీల మధ్య విభేదాలపై కూటమి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆప్ అధినేత కేజ్రీవాల్ పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మిగతా 2లో..

## ఢిల్లీ లిక్కర్ కేసులో మరోమారు కదలిక

- కేజ్రీవాల్ ఇడి విచారణకు కేంద్రం అనుమతి



న్యూఢిల్లీ,జనవరి15(వార్త వేదిక సూర్య): దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సెగలు రేపుతోంది. ఆప్.. బీజేపీ, కాంగ్రెస్ మధ్య హైవోల్టేజ్ డైలాగ్ వార్ నడుస్తోంది. గెలుపే లక్ష్యంగా మూడు పార్టీలు సరికొత్త ఎత్తుగడలతో ముందుకు సాగుతున్నాయి.. అయితే.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు మాజీ ముఖ్యమంత్రి, ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు మళ్లీ చిక్కులు ఎదురయ్యాయి. సరిగ్గా ఎన్నికలకు ముందు లిక్కర్ కేసు మళ్లీ కదలింది. ఢిల్లీ లిక్కర్ మిగతా 2లో..


## తెలుగు రాష్ట్రాలకు కొత్తగా ఆరుగురు జడ్జిలు

- సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు
- తెలంగాణ హైకోర్టు సిజెగా జస్టిస్ సంజయ్ పాల్ నియామకం



న్యూఢిల్లీ,జనవరి15(వార్త వేదిక సూర్య): తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులకు జడ్జిలుగా పలువురి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. తెలంగాణ హైకోర్టుకు నలుగురు, ఏపీ హైకోర్టుకు ఇద్దరి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. తెలంగాణ హైకోర్టుకు వై.రేణుక, నందికొండ నర్సింగరావు, తిరుమల దేవి, మధుసూదన్ రావు; ఏపీ హైకోర్టుకు మిగతా 2లో..





## ముగిసిన పండుగ - పెరిగిన ట్రాఫిక్

- హైదరాబాదు వైపుకు కొద్దిగా పెరిగిన వాహనాల రద్దీ
- వాహనాలను క్రమబద్ధీకరించిన పోలీసుల మోహరింపు
- సంక్రాంతికి వెళ్లి తిరిగి హైదరాబాదుకు చేరుకుంటున్న ప్రజలు
- గురువారం వాహనాల సంఖ్య పెరిగే అవకాశం ఉండడంతో భువనగిరి డిసిపి ఆధ్వర్యంలో పర్యవేక్షణ
- ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు చౌటుప్పల్‌లో పోలీసులకు తగు సూచనలు చేస్తున్న డిసిపి

చౌటుప్పల్ జనవరి 15 (వార్తా వేదిక సూర్య) సంక్రాంతి పండుగకు ఆంధ్రప్రదేశ్ కు హైదరాబాద్ నుండి ఎంతో మంది ప్రజలు తమ సొంత గ్రామాలకు వెళ్లి సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. బుధవారం సంక్రాంతి పండుగ ముగియడంతో మళ్లీ హైదరాబాదుకు ప్రజలు తిరిగి బయలుదేరుతున్నారు. గురువారం ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులు పనిచేస్తున్న ప్రజలకు సెలవులు ముగియడంతో మరియు స్కూలు ప్రారంభం కావడంతో మళ్లీ హైదరాబాద్ కు తమ సొంత వాహనాల్లో బయలుదేరుతున్నారు. కొంతమంది ప్రజలు ట్రాఫిక్ ఉంటుందని ఆలోచనతో ముందుగానే బయలుదేరి తమ గమ్యాలకు మిగతా 2లో..



## నౌకాదళం మరింత బలోపేతం

**అత్యాధునిక అస్త్రాల జోడింపు**

**యుద్ధనౌకలను జాతికి అంకితం చేసిన మోడీ**

ముంబయి,జనవరి15(వార్త వేదిక సూర్య): భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో మూడు అస్త్రాలు చేరాయి. అధునాతన యుద్ధ నౌకలు, ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లను బుధవారం నౌకాదళంలో చేర్చుకున్నారు. ముంబయిలోని నేవల్ డాక్‌యార్డ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరై..



యుద్ధ నౌకలను జాతికి అంకితం చేశారు. వీటి రాకతో నౌకదళ బలం మరింత పటిష్టం కానుంది. ఆయుధ తయారీ, సముద్ర భద్రతలో అగ్రగామి కావాలని ముందుకుసాగుతున్న భారత్ లక్ష్యసాధనకు ఇది పెద్ద ముందడుగుగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'దేశ రక్షణలో సైనికుల సేవలు ఎనలేనివి. దేశ భద్రత కోసం వారు ప్రాణాలను సైతం మిగతా 2లో..

## బీఆర్ఎస్.. బీ ఆర్ఎస్ఎస్..

- స్వాతంత్ర్యానికి వ్యతిరేకంగా మాట్లాడే వారిపై చర్యలు తీసుకోవాలి...
- మోహన్ భాగవత్‌పై మోదీ చర్యలు తీసుకుంటారా?
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఢిల్లీ,జనవరి15(వార్త వేదిక సూర్య): బీఆర్ఎస్ అనేది బీ ఆర్ఎస్ఎస్ అని, ఆర్ఎస్ఎస్ ఐడియాలజీతో వెళ్లేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బీజేపీ చేసే ఆరోపణలనే తెలంగాణలో బీఆర్ఎస్ చేస్తోందని ఆయన విమర్శించారు. ఢిల్లీలో ఏఐసీసీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవంలో బుధ వారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ చెప్పినట్లు ఆర్ఎస్ఎస్‌తో తమది సిద్ధాంతపరమైన వైరుధ్యమన్నారు. (ఐడియా లాజికల్ డిఫరెన్సెస్) స్వాతంత్ర్యం కోసం ఆర్ఎస్ఎస్ ఏ పోరాటం చేయలేదని, వారెవరూ ఎటువంటి త్యాగాలు చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.



స్వాతంత్ర్యం గురించి ప్రశంసించేందుకు, చెప్పేందుకు వారు సిద్ధంగా లేరని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. వాళ్ల వాస్తవ సిద్ధాంతమే అదని, మోహన్ భాగవత్ (ఆర్ఎస్ఎస్ సర్ సంఘచాలక్) అదే చెప్పారని, స్వాతంత్ర్య పోరాటంతో వాళ్లకు ఎలాంటి సంబంధం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ, నేతలు త్యాగాలు చేసి స్వాతంత్ర్యం తీసుకొచ్చారని, దేశాన్ని ముందుకు నడిపించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని రాహుల్ గాంధీ చెప్పారని మిగతా 2లో..



## తెలంగాణకు నీటి కేటాయింపుల విషయంలో బలమైన వాదనలు వినిపించాలి

- ఐఎస్ఆర్‌డబ్ల్యూడీఏ-1956 సెక్షన్ 3ని పరిగణనలోకి తీసుకోవాలి...
- గోదావరి-బనకచర్లపై అభ్యంతరాలతో జల్‌శక్తి మంత్రి, ఏపీ ముఖ్యమంత్రికి లేఖలు
- పోలవరం ముంపుపై నిర్దేశిత సమయంలో ఐఐటీతో అధ్యయనం
- నీటి పారుదల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఢిల్లీ,జనవరి15(వార్త వేదిక సూర్య): తెలంగాణకు అంతరాష్ట్ర నదీ జలాల వివాద చట్టం (ఐఎస్ఆర్ డబ్ల్యూడీఏ)-1956 సెక్షన్ 3 ప్రకారం నీటి కేటాయింపులు చేపట్టాలనే విషయంపై కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్-II (కేడబ్ల్యూడీటీ-II) ఎదుట బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం (ఏపీఆర్ఏ)-2014లోని సెక్షన్ 89 ప్రకారం ప్రాజెక్టులవారీగా నీటి కేటాయింపులు చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఏపీఆర్ఏ ప్రకారం ఏర్పాటైన అపెక్స్ కౌన్సిల్ సైతం సెక్షన్ 3 ఆధారంగా నీటి పంపకాలు రెండు రాష్ట్రాల మధ్య చేపట్టాలని సూచించిందని సీఎం తెలిపారు. కేడబ్ల్యూడీటీ-II తదుపరి విధివిధానాలపై (ఫర్‌దర్ టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్) ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినా అత్యున్నత న్యాయస్థానం ఎటువంటి స్టే ఇవ్వని విషయాన్ని సీఎం గుర్తు చేశారు. రాష్ట్ర నీటి పారుదల శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలోని తన అధికారిక




నివాసంలో బుధవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు.

సమీక్షలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్, నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా తదితరులు పాల్గొన్నారు. మిగతా 2లో..

## సౌదీ అరేబియాలో కిషన్ రెడ్డి పర్యటన

**ఘనంగా స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు**

ఢిల్లీ,జనవరి15(వార్త వేదిక సూర్య): సౌదీ అరేబియాలో భారతీయులు అందులో తెలుగు ప్రవాసీయులు కేవలం ఉపాధికి మాత్రమే పరిమితం కాకుండ వాణిజ్య, పరిశ్రమ రంగాలలో కూడా ఎదుగుతుండడం ఎంతో సంతోషం అని కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిఅన్నారు. కుటుంబ సమేతంగా న్యూఢిల్లీలో సంక్రాంతి పండుగ జరుపుకోంటున్న తనను.. ప్రధాని నరేంద్ర మోదీ, వాణిజ్య మంత్రి పియూష్ గోయెల్ తో కలిసి తన ఇంటికు వచ్చి పండుగ జరుపుకోన్న తర్వాత భారత-సౌదీ సంబంధాల పటిష్ఠతలో తన సౌదీ పర్యటన ముఖ్యమని చెప్పారని అన్నారు. రియాధ్ లో ప్రవాసీయులు బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పండుగ మధ్యలో తాను సౌదీకి రావాల్సి వచ్చిందన్నారు. అయితే, మిగిలిన సంక్రాంతిని తోటి తెలుగు వారి



మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని కిషన్ రెడ్డి అన్నారు. కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సంక్రాంతి మధ్యలో సౌదీ అరేబియా వెళ్లారు. ఖనిజ భవిష్యత్తుపై జరుగుతున్న అంతర్జాతీయ సదస్సులో ఆయన పాల్గొనడానికి వెళ్లారు. ఈ సందర్భంగా సౌదీ అరేబియా లోని తెలుగు ప్రవాసీ సమాజం కిషన్ రెడ్డికి నీరాజనం పలికింది. మిగతా 2లో..



## కేటీఆర్‌కు 'సుప్రీం' షాక్

- క్వాష్ పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీంకోర్టు
- క్వాష్ పిటిషన్ వెనక్కి తీసుకున్న కేటీఆర్

ఢిల్లీ,జనవరి15(వార్త వేదిక సూర్య): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి, కేటీఆర్‌కు సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ఆ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ ను సుప్రీం తిరస్కరించింది. బుధవారం ఉదయం కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది.

ఈ సందర్భంగా ఫార్ములా ఈ రేస్ కేసు విచారణ ప్రాథమిక దశలో ఉందని చెబుతూ, హైకోర్టు ఆదేశాలలో జోక్యం చేసుకోబోమని వ్యాఖ్యా నించింది. అయినప్పటికీ మీకు ప్రత్యామ్నాయ మార్గాలు మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## జక్కల లింగయ్య ఆశయాలు
# కొనసాగిద్దాం: ఎండి సలీం

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. జనవరి 15, ( వార్తా వేదిక సూర్య):** సిపిఎం పార్టీ పెద్ద బండ శాఖ ఆధ్వర్యంలో కామ్రేడ్ జక్కల లింగయ్య 3వ వర్ధంతి కార్యక్రమాన్ని పెద్ద బండ సెంటర్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ కౌన్సిలర్ ఎండి సలీం మాట్లాడుతూ పెద్ద బండలో జక్కల లింగయ్య పేదల పక్షాన పోరాడుతూ సర్వేనెంబర్ 214లో ఉన్న భూమిని పేదలకు పంచాలని ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలని ఆనాడు గుడిసెలు వేసి పోరాటం చేసి నాటి ఎమ్మెల్యే అయిన నర్రా రాఘవ రెడ్డి సహకారంతో పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించుటలో ప్రధాన భూమిక పోషించారన్నారు. అదేవిధంగా పెద్ద బండ ,గొల్లగూడ ప్రాంతం లో వ్యవసాయంపై ఆధారపడి జీవించే ప్రజలు ఎక్కువగా ఉన్నందున సహకార సంస్థ బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించి పేద ప్రజలకు అండగా ఉన్నాడు. పెద్ద బండను మున్సిపాలిటీలో కలపడం కోసం అనేక పోరాటాలు చేసి మున్సిపాలిటీలో కల్పించడం జరిగిందని అన్నారు. తదనంతరం వారి భార్య అయిన జక్కల పుష్పను కౌన్సిలర్ గా నిల్చోబెట్టి ఎన్నికల్లో గెలుపొంది ఈ వార్డు ప్రజలకు త్రాగునీరు,లో వోల్టేజ్ కరెంటు సమస్యను పరిష్కరించడంలో సపలమయ్యారు. ఆ విధంగా అనేక పోరాటాలు వారు నిర్వహించడం జరిగింది. వారి ఆశయ సాధన కోసం ఈ ప్రాంత ప్రజలు పాటుపడాలని కోరుతున్నాను.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు గాదే నరసింహ, శాఖ కార్యదర్శి పాక లింగయ్య టౌన్ కమిటీ సభ్యులు కోట్ల అశోక్ రెడ్డి మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, నోముల యాదయ్య ,తెలకలపల్లి శ్రీను, కొత్త అశోక్, పాక మల్లయ్య ,పాక బిక్షం, యాదగిరి రెడ్డి, రత్నం యాదయ్య, దాసరి ఆనంద్, కొత్త సోమలింగం, బోల్ల సైదులు, బోల్ల లింగయ్య, శరత్, ముత్తయ్య , వెంకన్న, శంబయ ,యాదమ్మ, దుర్గమ్మ, తదితరులు పాల్గొన్నార.

## ముగిసిన పండుగ - పెరిగిన ట్రాఫిక్

(మొదటి పేజీ తరువాయి)

చేరాలని ముందుగానే బయలుదేరుతున్నారు. దీంతో బుధవారం జాతీయ రహదారి కొద్దిగా వాహనాల రద్దీ కనబడుంది.దీంతో పోలీసులు వాహనాలు ట్రాఫిక్ జామ్ కాకుండా బుధవారం సాయంత్రం యాదాద్రి భువనగిరి డిసిపి వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని ముందుగానే జాతీయ రహదారిపై పోలీసులను ఏర్పాటు చేశారు. గురువారం నుండి వాహనాల రద్దీ పెరిగే అవకాశం ఉండడంతో ముందు జాగ్రత్తగా జాతీయ రహదారిపై పోలీసులను ఏర్పాటు చేసి ట్రాఫిక్ ను కంట్రోల్ చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాతీయ రహదారి ఎక్కడికక్కడ ప్రత్యేక చర్యలు తీసుకొని తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దీంతో వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా తమ గమ్యాలకు చేరుకుంటున్నారు. పోలీసులు ట్రాఫిక్ జామ్ కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో వాహనదారులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## తెలంగాణకు నీటి కేటాయింపుల విషయంలో
# బలమైన వాదనలు వినిపించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎటువంటి అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు చేప్టటడంపై కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు గోదావరి, కృష్ణా నది యాజమాన్య బోర్డులకు (జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ) తెలంగాణ తరపున అభ్యంతరాలు తెలుపుతూ లేఖలు రాయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రమైనా ఏ నదిపైనైనా ప్రాజెక్టు నిర్మించాలంటే జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీలతో పాటు పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలనే విషయాన్ని లేఖల్లో ప్రస్తావించాలని సీఎం సూచించారు. పోలవరం ప్రాజెక్టుతో భద్రాచలం ముంపు విష యంపై హైదరాబాద్ ఐఐటీతో అధ్యయనం చేయించే అంశాన్ని నిర్దేశిత సమయంలో పూర్తి చేయించాలని సీఎం అధికారులను ఆదేశించారు. సమ్మక్క సారక్క బ్యారేజీ, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు అను మతులు సాధించే ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం సూచించారు.

# కేటీఆర్‌కు 'సుప్రీం' షాక్

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నాయి కదా? అంటూ కేటీఆర్ తరఫు న్యాయవాదికి గుర్తుచేసింది. దీంతో క్వాష్ పిటిషన్ ను వెనక్కి తీసుకోవడానికి అనుమతించాలని కేటీఆర్ న్యాయవాది కోరగా, సుప్రీం ధర్మాసనం అంగీకరించింది. దీంతో కేటీఆర్ తన పిటిషన్ ను ఉపసంహరించుకున్నారు. ఫార్ములా ఈ రేసులో అవినీతి జరిగిందని కేటీఆర్ పై సీబీఐ కేసు నమోదు చేసింది. ఈ కేసును కొట్టి వేయాలంటూ కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ ను హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో కేటీఆర్ సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.

## సౌదీ అరేబియాలో కిషన్ రెడ్డి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

సౌదీలోని ప్రముఖ తెలుగు ప్రవాసీ సంఘం సాటా సెంట్రల్ ప్రతినిధులు రంజీత్, ముజ్జమ్మిల్, సుచరిత, ఆనందరాజు, పోకూరి ఆనంద్, శివారెడ్డి, సత్తిబాబులతో పాటు తెలుగు కళా క్షేత్రం అధ్యక్షులు రేవల్ అంథోని, విజయ చౌదరి, తెలుగు అసోసియేషన్ ఆఫ్ సౌదీ అరేబియా (తాసా) అధ్యక్షుడు స్వర్ణ తిరుపతి స్వామి, ఉర్దూ టోస్ట్ మాస్టార్స్ ప్రతినిధులు మోబీన్, వాసీఫ్ హైదరాబాద్ నగరానికి చెందిన ప్రవాసీ ప్రముఖులు సుల్తాన్ మజ్హారోద్దీన్ తో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రవాసీ ప్రముఖులు కూడ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

20 నిమిషాల పాటు ప్రసంగించి మంత్రి వెళ్ళిపోతారని నిర్వహకులు ప్రకటించినా తెలుగు వారి అప్యాయతతో రెండు గంటల పాటు కిషన్ రెడ్డి అందరితో కలిసి మెలిసి గడిపారు. తొలిసారి తెలుగు రాష్ట్రాలకు చెందిన ఒక కేంద్ర మంత్రి సౌదీకు వచ్చి ఆత్మీయంగా గడపడం ఆనందం కల్గించిందని అనేక మంది తెలుగు ప్రవాసీయులు ఈ సందర్భంగా పెర్కోన్నారు. ఈ కార్యక్రమాన్ని భారతీయ ఎంబసీ సౌజన్యంతో రియాధ్ లోని హైదరాబాద్ నగరానికి చెందిన వ్యాపారవేత్త మోహమ్మద్ నయీమోద్దీన్ నిర్వహించారు.

## తెలుగు రాష్ట్రాలకు కొత్తగా ఆరుగురు జడ్జిలు

(మొదటి పేజీ తరువాయి)

హరిహరనాథ శర్మ, యడవల్లి లక్ష్మణరావు పేర్లు సిఫార్సు చేసింది. జ్యుడీషియల్ ఆఫీసర్ల కోటాలో ఈ ఆరుగురు పేర్లను కొలీజియం సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది.ఇదిలావుంటే తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సుజయ్‌పాల్‌ను రాష్ట్రపతి నియమించారు. హైకోర్టు సీనియర్ న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సుజయ్‌పాల్‌కు సీజేగా బాధ్యతలు అప్పగిస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే బాంబే హైకోర్టు సీజేగా బదిలీ అయ్యారు. 1964 జూన్ 21న జన్మించిన జస్టిస్ సుజయ్‌పాల్ బీకాం, ఎంఎ, ఎల్ఎల్‌బీ పూర్తిచేసి 1990లో మధ్యప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకున్నారు.

పలు బ్యాంకులు, మానవ హక్కుల కమిషన్, బోర్డులకు సేవలు అందించిన ఆయన 2011 మే 27న మధ్యప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా... 2014 ఏప్రిల్ 14న శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసుతో 2024 మార్చి 21న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. తాజాగా ఆయన హైకోర్టు సీజేగా నియమితులయ్యారు.

## బీఆర్ఎస్..
# బీ ఆర్ఎస్ఎస్..

**మొదటి పేజీ తరువాయి..**

సీఎం వివరించారు. స్వాతంత్ర్యానికి విరుద్ధంగా ఎవరైనా మాట్లాడితే వారిపై చట్టపరమైన విచారణ చేయాలని, ఆ క్రమంలోనే మోహన్ భాగవత్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ వాళ్లు తప్పుడు ఆరోపణలు చేయడంలో దిట్టలని, అందుకే తాము భారతీయ ఝూటా (అబద్ధాలు) పార్టీ అంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ చెబుతున్న విషయాలపై ఎక్కువ దృష్టి పెట్టాల్సిన పని లేదని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మోహన్ భాగవత్‌తో ఉన్నారా లేక దేశ స్వాతంత్ర్యం కోసం అమరులైన లక్షలాది వెంట ఉన్నారా అనేది స్పష్టం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ నేతలు కాంగ్రెస్ పై ఆరోపణలు చేస్తూ స్వాతంత్ర్యం విషయంలో మోహన్ భాగవత్ మాట్లాడిన అంశాన్ని తక్కువ చేసే ప్రయత్నం చేస్తున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మోహన్ భాగవత్‌పై చర్యలు తీసుకుంటారా లేదా దేశ ప్రజలకు స్పష్టం చేయాలని సీఎం డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ నుంచి తాము నేర్చుకోవాల్సింది ఏం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో చట్టం తన పద్ధతిలో నడిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని



స్పష్టం చేశారు. ఎక్కడైనా, ఎవరిపైనైనా దాడులు జరిగితే పోలీసులు చర్యలు చేపడతారని, శాంతి భద్రతల సమస్య తలెత్తితే పోలీసులు జోక్యం చేసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేశారని సీఎం స్పష్టం చేశారు. గత ప్రభుత్వం హయంలో పోలీసులతో కలిసి బీఆర్ఎస్ వాళ్లు కాంగ్రెస్ కార్యాలయాలపై దాడులు చేశారని, తాము అలా చేయడం లేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఎక్కడైనా తప్పు జరిగితే దానిని సరిదిద్దేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని సీఎం అన్నారు.

### దేశ ప్రజల ప్రయోజనాలకు వేదిక...

ఏఐసీసీ నూతన కార్యాలయం దేశ ప్రజల ప్రయోజనాలకు వేదిక కాబోతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఢిల్లీలో ఏఐసీసీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. దేశ ప్రగతి కోసం ప్రణాళికలు సిద్ధం చేసే కార్యాలయాన్ని కాంగ్రెస్ నిర్మించుకుందన్నారు. ఈ కార్యాలయం నుంచే దేశాన్ని బలమైన, శక్తిమంతమైన దేశంగా మార్చడానికి ప్రణాళికలు రచిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ద్వారా దేశానికి రాజ్యాంగాన్ని అందించిందన్నారు. ఆ రాజ్యాంగ స్ఫూర్తితో పేద ప్రజలు.. ముఖ్యంగా ఆదివాసీలు, దళితులు, బలహీన వర్గాలు, మైనారిటీల సంక్షేమానికి, అభివృద్ధికి పాటుపడుతోందని సీఎం తెలిపారు. 140 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ ఇన్ని సంవత్సరాల తర్వాత సొంత కార్యాలయాన్ని నిర్మించుకుందన్నారు. ఇన్ని సంవత్సరాలు దేశాన్ని నడిపించిన కాంగ్రెస్ పార్టీ ఎంత నిస్వార్థంగా ఇన్ని రోజులు ప్రజలకు సేవలు అందించిందనేందుకు ఇదే నిదర్శనమన్నారు. 140 సంవత్సరాలు ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆర్థిక స్థితిగతులను, 40 ఏళ్ల భారతీయ జనతా పార్టీ, ఇతర ప్రాంతీయ పార్టీల ఆర్థిక స్థితిగతులు ఏ విధంగా ఉన్నాయో దేశ ప్రజలందరికీ తెలుసని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ నూతన కార్యాలయం నుంచే దేశాన్ని ఇరవై ఒకటో శతాబ్దంలో ఏవిధంగా ముందుకు తీసుకెళ్లాలో ప్రణాళికలు రూపొందుతాయని సీఎం తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభించుకున్న రోజు దేశ ప్రజలకు పండగ రోజని, దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన పార్టీ ఒక అద్భుతమైన కార్యాలయాన్ని నిర్మించుకొని ప్రారంభించుకున్న రోజని సీఎం అన్నారు.

# నిజమైన అర్హులకే పథకాలు దక్కాలి

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ, ఈ నాలుగు ప్రతిష్టాత్మక పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఏవిధమైన అపోహలకు తావివ్వకూడదని స్పష్టం చేశారు. ఈ పథకాలన్నీ నిజమైన అర్హులకే దక్కేలా పకడ్బంది చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతు భరోసాకు సంబంధించి భూముల వివరాలను రెవిన్యూ శాఖ ద్వారా వ్యవసాయ శాఖకు పంపడం జరిగిందని, సాగుయోగ్యంకానిభూములను క్షేత్ర స్థాయిలో తనిఖీ నిర్వహించాలని అన్నారు. సంయుక్త సందర్శనలు నిర్వహించి, గ్రామసభల్లో వ్యవసాయ యోగ్యం కాని భూముల వివరాలు ప్రదర్శించి, చదివి వినిపించి ఆమోదం పొందాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించి, ఉపాధిహామీ పథకంలో కనీసం 20 రోజులు పనిచేసిన భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాల జాబితాను, గ్రామ సభల్లో ప్రకటించి ఆమోదం పొందాలని సి.ఎస్ తెలిపారు.రేషన్ కార్డుల మంజూరీకై రూపొందించిన లబ్దిదారుల ముసాయిదా జాబితా గ్రామసభల్లో ఆమోదం పొందాలన్నారు. ఇదేవిధంగా, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శక సూత్రాల ఆదేశాలకు అనుగుణంగా లబ్దిదారుల ముసాయిదా జాబితా ను గ్రామాలలో ప్రదర్శించాలనిఅన్నారు. గ్రామీణ ప్రాంతాలలో, గ్రామపంచాయతీల వారిగా మరియు పట్టణ ప్రాంతాల్లో వార్డుల వారిగా సభలు నిర్వహించాలన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో లబ్దిదారుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున, లబ్దిదారుల జాబితా ఎంపిక, డాటా ఎంట్రీ, క్షేత్ర స్థాయి వెరిఫికేషన్ తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ను ఆదేశించారు. ప్రతివరకు, ఈ నాలుగు పథకాలకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలన, ప్రత్యేక బృందాల ఏర్పాటు, ముసాయిదా జాబితా తయారీ, డేటా ఎంట్రీ ఏర్పాట్లు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు చేసిన ప్రత్యేక శ్రద్ధని సి.ఎస్ అభినందించారు. ఈ నాలుగు పథకాల అమలుకై రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక అనుగుణంగా అమలయ్యేలా సంబంధిత కార్యదర్శులు పర్యవేక్షించాలని సి.ఎస్. శాంతి కుమారి ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పౌర సరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శిడి.ఎస్. చౌహాన్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధప్రకాష్, పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, రాష్ట్రంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, జీహెచ్ఎంసి కమిషనర్, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ లిక్కర్ కేసులో
# మరోమారు కదలిక

(మొదటి పేజీ తరువాయి)

పాలసీ కేసులో అరవింద్ కేజీవ్రాల్, మనీష్ సిసోడియా విచారణకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి బుధవారం అనుమతి ఇచ్చింది.

అయితే.. ప్రజా ప్రతినిధుల్ని విచారించాలంటే ముందస్తుగా అనుమతి ఉండాలంటూ గత నవంబర్‌లో సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే అనుమతి కోసం ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనాకి చాన్నాళ్ల క్రితమే ఈడీ లేఖ రాసింది. దానిపై ఆయన నిర్ణయం ఇప్పుడు తీసుకున్నారు. ఆ వెంటనే కేంద్రం కూడా ఇడి విచారణకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. కాగా.. 70 శాసనసభ స్థానాలు ఉన్న ఢిల్లీలో ఫిబ్రవరి 5న ఒకే విడతలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడికానున్నాయి.. ఈ క్రమంలోనే.. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసు విచారణకు కేంద్రం ఈడీకి అనుమతి ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. అయితే.. ఢిల్లీ లిక్కర్ కేసు సూత్రదారి, కింగ్‌పిన్ ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాలే అంటూ ఆరోపణలు వచ్చాయి. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021-22లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఈడీ కేసు నమోదు చేసింది.. ఈ కేసులో కేజీవ్రాల్ సహా పలువురిని ఈడీ అరెస్టు చేయడంతోపాటు విచారించింది.. కాగా.. 2024 మార్చి 21న కేజీవ్రాల్‌ను ఇఅ మనీలాండరింగ్ కేసులో అరెస్టు చేసింది. ఇదే కేసులో జూన్ 26న అఃఎ కూడా రంగంలోకి దిగి అవినీతి కేసులో అరెస్టు చేసింది. చివరికి సెప్టెంబర్‌లో సుప్రీంకోర్టు కేజీవ్రాల్‌కు బెయిలిచ్చింది. ఈకేసులో మనీష్ సిసోడియా 17 నెలలపాటు జైల్లో ఉన్నారు. ఇప్పుడు తాజా ఈడీ విచారణకు అనుమతి నేపథ్యంలో.. ఢిల్లీ రాజకీయాలు ఉత్కంఠగా మారాయి. మనీలాండరింగ్ కేసులో మనీష్ సిసోడియాను కూడా ఇఅ ప్రాసిక్యూట్ చేయబోతోంది.

# ఇండియా కూటమిలో మొదలైన లుకలుకలు

**(మొదటి పేజీ తరువాయి)**

విమర్శలు చేయడంపై సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ మాట్లాడుతూ తామంతా లోక్‌సభ ఎన్నికల్లో గెలవాలని కోరుకున్నామని.. అందుకే కూటమిని ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. కానీ ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీకి, కాంగ్రెస్‌కు మధ్య పోటీలా కనిపిస్తోందని పేర్కొన్నారు. ఇక్కడ ఆప్‌నకు బలం ఉంది కాబట్టి ఇండియా నేతలు ఆప్‌నకు మద్దతిస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.

కూటమిని ఏర్పాటు చేసే సమయంలో అన్ని పక్షాలు ఏం నిర్ణయం తీసుకున్నాయో వాటిని కాంగ్రెస్ మరోసారి గుర్తు చేసుకోవాలని కోరారు. తమ ప్రత్యర్థి అయిన భాజపాను ఓడించడానికి అవకాశం ఉన్న చోట ప్రాంతీయ పార్టీలకు తమ మద్దతు ఇవ్వాలని కూటమి నేతలు చేసుకున్న ఒప్పందం ఇప్పుడు ఏమయ్యిందని ప్రశ్నించారు. దిల్లీలో ఆప్ బలంగా ఉంది కాబట్టి తమ మద్దతు దానికే అని స్పష్టం చేశారు. భాజపాను ఓడించడమే తమ లక్ష్యమన్నారు. తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ బెనర్జీ మాట్లాడుతూ అఖిలేశ్ యాదవ్ మాటలతో ఏకీభవిస్తున్నట్లు తెలిపారు. ఎన్సీపీ నేత శరద్‌పవార్ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. కేవలం పార్లమెంట్ ఎన్నికల వరకే ఇండియా కూటమి పొత్తు అని స్పష్టంచేశారు. రానున్న ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు సహా స్థానిక సంస్థల ఎన్నికల్లో తాము ఒంటరిగానే పోటీ చేసే అవకాశం ఉందని ప్రతిపక్ష 'ఎంవీయే' కూటమిలోని శివసేన (యూబీటీ) ఇటీవల ప్రకటించింది. ఈ క్రమంలోనే ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్ కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ స్థాయి ఎన్నికల్లో పోటీకే 'ఇండియా' కూటమి ఏర్పడిందని.. అసెంబ్లీ, స్థానిక ఎన్నికల గురించి తాము ఎప్పుడూ చర్చించలేదని పేర్కొన్నారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల విషయాని కొస్తే.. అరవింద్ కేజీవ్రాల్‌కు కూటమి పార్టీలు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. 'ఇండియా' కూటమి ఏర్పడినప్పుడు దేశ సమస్యలు, జాతీయ స్థాయి ఎన్నికల గురించి మాత్రమే చర్చ జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికలు, రాష్ట్ర ఎన్నికలు ప్రస్తావనకు రాలేదు' అని ముంబయిలో శరద్ పవార్ మీడియాతో మాట్లాడారు. ముంబయి స్థానిక ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలా? లేదా విడివిడిగానే బరిలోకి దిగాలా? అనేది నిర్ణయించేందుకు 8-10 రోజుల్లో ఎంవీయే పార్టీలు సమావేశమవుతాయని చెప్పారు. కూటమిలో తమ మధ్య సంప్రదింపులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కేజీవ్రాల్‌కు ఎన్సీపీ(ఎస్పీ) మద్దతు ఇస్తుందని కాంగ్రెస్ చెప్పడాన్ని పవార్ తోసిపుచ్చారు. విపక్షాలన్నీ కలిసి కేజీవ్రాల్‌కు సాయం చేయాలన్నదే తన అభిప్రాయమని పేర్కొన్నారు. మహారాష్ట్రలో శరద్ పవార్ భిన్నమైన రాజకీయాలు చేశారని.. అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా విజయంతో వాటికి తెర పడినట్లయ్యిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇటీవల వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. దీన్ని శరద్ పవార్ కొట్టిపారేశారు. హోంమంత్రి పదవి మర్యాదను కొనసాగించాలని హితవు పలికారు.

భుజ్ భూకంపం సమయంలో తాను ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ.. అప్పటి ప్రధాని వాజ్‌పేయీ తనను విపత్తు ప్రతిస్పందన నిర్వహణ అథారిటీ వైస్ ఛైర్మన్‌గా నియమించారని గుర్తుచేశారు. ప్రస్తుత నేతల మధ్య సత్సంబంధాలు కొరవడ్డాయన్నారు. ఎన్డీయేకు మద్దతు ఇస్తారనే ఊహాగానాలపై స్పందిస్తూ. తమ పార్టీకి చెందిన ఒక్క ఎంపీ కూడా భాజపాతో వెళ్లేందుకు ఇష్టపడటం లేదన్నారు.

# రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలపై నేతల చర్చ

### ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్‌తో నేతల భేటీ
### రాహుల్ పర్యటన, పార్టీ పదవులపైనా చర్చ
### వివరాలు వెల్లడించిన పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**న్యూఢిల్లీ,జనవరి15(వార్త వేదిక సూర్య):** తెలంగాణలో రాహుల్ పర్యటనపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ రాష్ట్ర నేతలతో చర్చించారు. పార్టీ పటిష్టత తదితర అంశాలపైనా చర్చించినట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో తెలంగాణ ముఖ్యనేతల కీలక సమావేశం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. సుమారు గంటన్నర పాటు వివిధ అంశాలపై కేసీ వేణుగోపాల్‌తో చర్చించారు. ఫిబ్రవరి తొలి లేదా రెండో వారంలో రాష్ట్రంలో రాహుల్ గాంధీ సభ ఉంటుందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. కేసీ వేణుగోపాల్‌తో కాంగ్రెస్ నేతల భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'సూర్యాపేట లేదా ఖమ్మంలో రాహుల్ సభ ఉండే అవకాశముంది. ఈ నెలాఖరులోపు నామినేటెడ్, కార్పొరేషన్ ఛైర్మన్ల భర్తీ ఉంటుంది. కేబినెట్ విస్తరణపై సీఎం, అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుంది. పీసీసీ కార్యవర్గం కూర్పుపై చర్చించాం. ప్రజల్లో ఉన్నవారికే డీసీసీ అధ్యక్ష పదవులు' ఇస్తాం అని మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫిబ్రవరిలో తెలంగాణలో పర్యటించనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటన ఖరారుపై ఢిల్లీలో కేసీ వేణుగోపాల్ తో రాష్ట్ర మంత్రులు, ఇతర నేతలు చర్చించారు. ఢిల్లీలోని కేసీ వేణుగోపాల్ నివాసంలో తెలంగాణ ప్రభుత్వ పనితీరుపై చర్చించారు. సంస్థాగత అంశాలతో పాటు, శాఖల వారీగా పనితీరుపై సమీక్ష చేపట్టారు. కేసీ వేణు గోపాల్ మంత్రులతో ముఖాముఖి భేటీలు నిర్వహించారు. మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఈ నెలాఖరు లేదా ఫిబ్రవరి మొదటి వారంలో



సూర్యాపేట లేదా ఖమ్మంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. 'సంవిధాన్ బచావో' ర్యాలీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొననున్నారని అన్నారు. ఈ సమావేశంలో ఈ నెలాఖరు కల్లా నామినేటేడ్ పదవులను భర్తీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అంతేకాకుండా.. పీసీసీ కార్యవర్గం ఏర్పాటు పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే నిజమైన కార్యకర్తలకే జిల్లా కాంగ్రెస్ కమిటీ' (డీసీసీ) అధ్యక్ష పదవులివ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. డీసీసీ అధ్యక్షులు ప్రతిపాదించి, సిఫార్సు చేసే వారికే ప్రాధాన్యతనిచ్చి, వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఇవ్వనుంది అధిష్ఠానం. వచ్చే జీహెచ్ఎంసీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం దిశగా సమిష్టిగా సన్నద్ధం కావాలని నిర్దేశర చేశారన్నారు.

# నౌకాదళం మరింత బలోపేతం

(మొదటి పేజీ తరువాయి)

లెక్క చేయరు. నౌకాదళం బలోపేతానికి నేడు మరో ముందడుగు పడింది. తొలిసారిగా.. రెండు యుద్ధ నౌకలు, జలాంతర్గామిని ఒకేసారి మనం ప్రారంభించుకున్నాం. ఇవన్నీ భారత్‌లో తయారైనవే. వీటితో నౌకాదళానికి నూతన బలం, దార్శనికత అందుతుంది' అని వివరించారు. 'సముద్ర తీర రక్షణకు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. గత పదేళ్లలో 33 యుద్ధ నౌకలు, ఏడు జలాంతర్గాములు నేవీలో చేరాయి. రక్షణరంగ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నాం. దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.25 లక్షల కోట్లు దాటింది. మన రక్షణ పరికరాలను 100కు పైగా దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. మాదక ద్రవ్యాలు,




ఆయుధాలు, ఉగ్రవాదం నుంచి సముద్రతీరాలను రక్షించడంలో మనం ప్రపంచ భాగస్వామిగా మారాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు.ఐఎన్ఎస్ సూరత్.. పీ15బీ గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ ప్రాజెక్ట్ కింద అభివృద్ధి చేస్తున్న నాలుగో యుద్ధనౌక. ప్రపంచంలోనే భారీ, అత్యాధునిక డిస్ట్రాయర్ యుద్ధ నౌకల్లో ఇదొకటి. ఇందులో స్వదేశీ వాటా 75 శాతం. ఈ యుద్ధ నౌకలో అధునాతన ఆయుధ-సెన్సర్ వ్యవస్థలు ఉన్నాయి.

నెట్‌వర్క్ సెంట్రిక్ సామర్థ్యం దీని సొంతం.ఐఎన్ఎస్ నీలగిరి.. పీ17ఏ స్టెల్త్ ఫ్రిగేట్ ప్రాజెక్టులో తొలి యుద్ధనౌక. శత్రువును ఏమార్చే స్టెల్త్ పరిజ్ఞానంతో దీన్ని తయారుచేశారు. ఐఎన్ఎస్ వాఘ్‌షీర్.. పీ75 కింద రూపొందిస్తున్న ఆరో, చివరి జలాంతర్గామి. ఫ్రాన్స్‌కు చెందిన నేవల్ గ్రూప్ సహకారంతో దీన్ని అభివృద్ధి చేశారు.



# అంతర్జాతీయ కైట్స్ & స్వీట్స్ ఫెస్టివల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే శ్రీగణేష్

**సికింద్రాబాద్,జనవరి 15( వార్తా వేదిక సూర్య):** మకర సంక్రాంతి సంబరాలు పురస్కరించుకొని పరేడ్ గ్రౌండ్స్ లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ కైట్స్ %డ% స్వీట్స్ ఫెస్టివల్ ను బుధవారం కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీగణేష్ సందర్శించారు. అనంతరం అక్కడ ఉన్న స్వీట్ స్టాల్స్ ను పరిశీలించారు అదేవిధంగా ఉత్సాహంగా పతంగులు కూడా ఆయనా ఎగురవేసారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ.. కొత్త సంవత్సరంలో మొదటి పండుగ సంక్రాంతి అని, ఈ పండుగ అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు ఆయు రారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ముందుగా భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు..అలాగే మీరు అనుకున్న విజయాలను సాధించాలని పేర్కొన్నారు.

ఈ ఇంటర్నేషనల్ కైట్స్ అండ్ స్వీట్స్ ఫెస్టివల్ 13వ తేదీ నుంచి 15 వ తేదీ వరకూ జరుగుతుందని, ఇక్కడ ప్రభుత్వం సకల సదుపాయాలు కల్పించిందని అందరూ కూడా వచ్చి ఎంజాయ్ చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు, యువకులు పాల్గొన్నారు.

# టిటిడి ఆధ్వర్యంలో శ్రీ కాశీ విశ్వనాథ క్షేత్రంలో ఘనంగా గోపూజోత్సవం

**హైదరాబాద్, జనవరి 15, (వార్తా వేదిక సూర్య):** తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా శివపురి కాలనీ లోనీ శ్రీకాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయ సముదాయంలో గోపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గోపూజ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా నాగరాజు శర్మ, బలరాం ల వేద మంత్రోచ్ఛరణ ల మధ్య గోమాతను పుష్పములు పట్టువస్త్రము లతో అలంకరించి గోగ్రాసముగా ఫలములు, బెల్లము, అటుకుల తదితర మిశ్రమం తో తయారు చేసిన ప్రత్యేక నైవేద్యమును గోవులకు నైవేద్యంగా సమర్పించడం జరిగింది. అనంతరం విజయ ప్రతాప్ మహారాజ్ జి, గోమాత విశిష్టత గురించి ప్రవచనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార మండలి సభ్యులు టి సురేందర్ ఆలయ మేనేజర్ ఎం సోమశేఖర్ కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ జాల సత్యనారాయణ, భువన్ శ్రీ షణ్ముఖ, లితిశ్రీ రామగిరి, లోకనాద్ మిశ్రా, చల్లా కోటయ్య, జ్యోతి, పుష్పలీల, అశోక్, రాచకొండ మల్లేష్, సుబ్బలక్ష్మి, సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2025 పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే శ్రీగణేష్

**సికింద్రాబాద్,జనవరి 15( వార్తా వేదిక సూర్య):** విద్యార్థులందరూ మంచిగా చదువుకోని ఉన్నత స్థాయికి ఎదగాలని కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ అన్నారు.

బుధవారం ఆయనా క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ గురుకులాలలో వచ్చే విద్యాసంవత్సరా నికి ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ -2025 పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ఆయనా చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయనా మాట్లా డుతూ...ప్రభుత్వం తరుపున గురుకులాలలో అన్ని రకాల వసతులు



కల్పిస్తామని, మంచి విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు.

అదే విధంగా విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని విని యోగించుకొని ఈ ఎంట్రన్స్ టెస్ట్ రాసి ప్రభుత్వ గురుకులాల్లో చేరి విద్యావంతులై విజేతలుగా నిలవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మహేంద్ర హిల్స్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సునీత, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల అసోసియేషన్ రాష్ట్ర అధ్య క్షులు నరసింహులు గౌడ్‌తో పాటు దివ్య, రంజిత్, రవీందర్ పాల్గొన్నారు.






# తొర్రూరు మండల కేంద్రంలో జిలా పరిషత్ సెకండరీ స్కూల్‌లో ముత్యాల ముగ్గుల పోటీ

**తొర్రూర్,జనవరి 15( వార్తా వేదిక సూర్య):** తొర్రూరు పట్టణం కేంద్రంలో హనుమాడ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్న మహిళలు తమ ప్రతిభను ప్రదర్శించారు. సాంప్రదాయ ఆచారాలను, కళాత్మక నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ పోటీలు నిర్వహించబడ్డాయి.. విజేతలకు బహుమతులు పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా అందజేసారు..

ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సాంస్కృతిక విలువలు సాంప్రదాయ కళారూపాలను ప్రోత్సహిం చడం సమాజంలో సానుకూలతను పెంచుతుందని, ముఖ్యంగా మహిళల సృజనాత్మకతకు ప్రోత్సాహం కల్పించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు..

కళారూపాల సంరక్షణ ముత్యాల ముగ్గుల వంటి భారతీయ సంప్రదాయ కళల ప్రాధాన్యతను గుర్తించి, భవిష్యత్ తరాలకు అవగాహన కల్పించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని వారు పేర్కొన్నారు. సమాజ సేవలో భాగస్వామ్యం హనుమాడ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న ఈ ప్రయత్నం ఇతరులకు ప్రేరణగా నిలుస్తుందని, సామాజిక సేవలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

పోటీల్లో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేస్తూ, విజేతల ప్రతిభను ప్రశంసించారు. ఈ కార్యక్రమం స్థానికంగా మంచి స్పందన పొందింది. ఇది కేవలం సాంస్కృతిక కార్యక్రమమే కాకుండా, మహిళల సామర్థ్యాలను వెలికితీసే ప్రయత్నంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మహిళ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# కురుమల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపేలా చర్యలు తీసుకుంటాం

### రాష్ట్ర కురుమ సంఘం నాయకుడు బండ సూరి


**గండిపేట్, జనవరి 15( వార్తా వేదిక సూర్య):** కురుమల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కురుమ సంఘం నాయకుడు బండ సూరి అన్నారు. గురువారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకుడు బండ సూరి హాజరయ్యారు. అనంతరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్పొరేషన్ కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించు కోవడం సంతోషంగా ఉందని వివరించారు. కార్పొరేషన్ కురుమ సంఘం అభివృద్ధి కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని వెల్లడించారు. సంఘం ఆధ్వర్యంలో సంఘసేవ, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తితే కురుమలకు అండగా ఉంటామని వివరించారు. హార మైసమ్మ దేవాలయ నిర్మాణ దాత అయిన బండ సూరిని కులస్తులు అంతా కలిసి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, కుల సోదరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ సంఘ అధ్యక్షుడు తాండ్ర రమేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కె లక్ష్మణులు తదితరులు పాల్గొన్నారు.'











# జాల సత్యనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు

**హైదారాబాద్, జనవరి 15( వార్తా వేదిక సూర్య):** జలమండలి ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి డాక్టర్ జాల సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా వాళ్లు ఎన్జీవో సంస్థల ప్రతినిధులు ఆయనను ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి 2025 డైరీని బహూకరించి జన్మదిన శు భాకాంక్షలు అదేవిధంగా నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి సురేందర్ సేవ్ ఫౌండేషన్, ఏం అశోక్ అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ, పుష్పలీల పిఆర్డిఎస్, ఆర్ మల్లేష్ జనని ఫౌండేషన్, డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి మమత ఎడ్యుకేషనల్ సొసైటీ, నందీశ్వర్ స్పీడ్ సంస్థ, ఎం వెంకన్న మారి సంస్థ, డాక్టర్ చల్లా కోటయ్య స్వేచ్ఛ స్వచ్ఛంద సంస్థ, విప్లవ్ మార్పు సంస్థ, బి రవి కుమార్ గాయత్రి ఫౌండేషన్ తదితర సంస్థల ప్రతినిధులు విజయ ప్రతాప్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు

# నాలుగు పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించిన ఆర్డీవో జగదీష్ రెడ్డి

**మహేశ్వరం,జనవరి 15( వార్తా వేదిక సూర్య):** మహేశ్వరం మండల కేంద్రంలో సర్వ సభ సమావేశం ప్రభుత్వము 26 వ తారీకున మొదలు పెట్టబోయే 4 పథకాలు 1) రైతు భరోసా 2) ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 3) నూతన రేషన్



కార్డులు జారీ 4) ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు సంబంధించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మి, ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి , తహశీల్దార్ సైదులు, ఎంపీవో రవీందర్ రెడ్డి, డీటీ నవత, ఎంఏఓ నాగమణి , ఏపీవో పరిమళ, ఏపీఎం సత్యనారాయణ, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఎస్సిఆర్పి సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# ఘనంగా చిలుకూరులో సంక్రాంతి భోగి కనుమ వేడుకలు

### చైనా మాంజాతో జాగ్రత్త

### ప్రతి ఒక్కరూ ప్రతి సంవత్సరం దారం మాంజను వాడాలి

**మొయినాబాద్, జనవరి 15( వార్తా వేదిక సూర్య)** మండలంపరిధిలోని చిలుకూరు గ్రామంలో యవకులు సంక్రాంతి, కనుమ ,భోగి సందర్భంగా చిన్న పెద్ద అంతా కలిసి గాలిపటాలు ఎగరవేశారు ,చైనా మాంజాతో జరిగే అనర్థాలపై పిల్లలకు అవగాహన కల్పిస్తూ యువకులు గాలిపటాలు ఎగరేసేటప్పుడు జాగ్రత్త వహించాలని చైనా మాంజాతో పలువురు వాహనదారులు,



పక్షులు, సైనికకులు, వాహనదారులు, మరణించిన ఘటనలు అందరికీ తెలిసిన సంఘటనని చైనా మాంజా వాడకూడదని సంక్రాంతికి జరుపుకోవాలని గ్రామ స్తులందరూ సుఖశాంతులతో ఉండాలని గ్రామ యువకులు కోరారు

# మేడపై నుంచి ప్రమాదవశాత్తు పడి వ్యక్తి మృతి

**గండిపేట్, జనవరి 15( వార్తా వేదిక సూర్య):** పండగ వేళ మైలార్‌దేవ్ పల్లి మార్కండేయనగర్ లో విషాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మార్కండేయ నగర్ కు చెందిన





మాధవరావు అనే వ్యక్తి పిల్లలతో కలిసి గాలిపటాలను ఎగురవేస్తున్న క్రమంలో భవంతి పైకి వెళ్లాడు. కాగా ఒక్క సారిగా కాలు జారి కింద పడ్డాడు.

రెండవ అంతస్తు నుంచి కింద పడటంతో తీవ్ర గాయాలకు గురయ్యాడు. దీంతో మాధవరావును చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న క్రమంలో మాధవరావు మృత్యువాత పడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# నేలరాలిన అరుణ తారల ఆశయాలు సాధిస్తాం..

## - సిపిఐ. యం. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుంటోజు శ్రీనివాస్ చారి

**సంస్థాన్ నారాయణపురం,జనవరి 15, (వార్తా వేదిక సూర్య):** అమరవీరుల ఆశాల నెరవేర్చడం కోసమే సంక్రాంతి వేడుకలు సందర్భంగా క్రీడోత్సవ నిర్వహించిన డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఈ కార్యక్రమానికి సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుంటోజు శ్రీనివాస చారి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ శ్రమ జీవి సమైక్యత కోసం అట్టడుగు వర్గాల ప్రజలకు నిరంతరం పనిచేస్తున్న కమ్యూనిస్టు పార్టీ ఆదర్శ భావాలకు అనుగుణంగా కీసరి రామచంద్రారెడ్డి మండలంలోని ఇతర గ్రామాలలో సిపిఐ ఎం ఎర్రజెండా పార్టీని ఏర్పాటు చేసి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం అందేలా ఎనలేని సేవ చేశారు బడుగు బలహీన వర్గాల ప్రజలను ఐక్యపరుస్తూ కూడూ లేని సమాజంలో కూలి పెంచాలి భూమి పంచాలని నినాదంతో అనేకమందిని పోరాటాల ద్వారా సమస్యను పరిష్కరించి ప్రయత్నం కృషి చేశారు.

నేటికి సమాజంలో స్వేచ్ఛ సమానత్వం అన్ని వర్గాల ప్రజలు మంచి మార్గంలో నడిచేటువంటి కార్యక్రమాన్ని తీసుకున్నటువంటి మహానీయులు ఎంతోమంది ఎర్రజెండా పరంగా తమ ప్రాణాలను త్యాగం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గౌడ యాది




రెడ్డి మండల కమిటీ నాయకులు కడ్తాల భిక్షం ప్రజానాట్యమండలి నాయకులు సుదర్శన్ చారి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు చిమిర్యాల మాజీ సర్పంచ్ తుమ్మల నర్సిరెడ్డి బద్దం మల్లారెడ్డి కీసరి పర్వత రెడ్డి సుదర్శన్ రెడ్డి నేలపట్ల మాజీ ఎంపీటీసీలు కాలేజీ ప్రొఫెసర్ బత్తుల శంకర్ కర్నాటి శంకరయ్య సిరిపంగి రామచంద్రయ్య తదితరులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మున్సిపాల్టీ పరిధిలోని పేదలకు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపచేయ్యాలి:సీపీఎం

**మోత్కూరు,జనవరి 15, (వార్తా వేదిక సూర్య):** మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వ్యవసాయ పేద కూలీలకు, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద సంవత్సరానికి 12 వేల రూపాయలు వర్తింప చేయ్యాలని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాడు ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో దాదాపు నాలుగువేల కుటుంబాలు పేదరికంలో ఉన్నాయని, మేజర్ గ్రామ పంచాయితీతో పాటు, బుజిలాపురం, కొండగడప, గ్రామాలను విలీనం చేసి మున్సిపాలిటీ ఏర్పాటు చేయడంతో, ఉపాధి హామీతో పాటు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తించే అవకాశం లేకుండా పోయిందని, దీనివల్ల పేదలకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మోత్కూర్ మున్సిపాలిటీ మొత్తం కూడ వ్యవసాయ అదారిత ప్రాంతం కావడంతో, మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికే నిరుపేద వ్యవసాయ కూలీలు ఉపాధి కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురౌతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు పేదలందరికి 12 వేల రూపాయలు ఇస్తామని, హామీ ఇచ్చి, అమలుకు వచ్చే సరికి మున్సిపాల్టీ పరిధిలోని నిరుపేద కూలీలకు వర్తించకుండా




ఉపాధిహామీ జాబ్ కార్డు లింక్ పెట్టడం సరికాదన్నారు రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీ పరిధిలోని పేదలకు కూడ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.

ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పసునూరి చంద్రారెడ్డి, దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, తదితరులు ఉన్నారు.

# క్రీడా రంగంలో గెలుపు, ఓటములు సహజం

**మోత్కూరు,జనవరి 15, (వార్తా వేదిక సూర్య):** క్రీడా రంగంలో గెలుపు, ఓటములు సహజమని ఓటమితో యువత ఏలాంటి ఆందోళనకు గురికావొద్దని మున్సిపల్ కౌన్సిలర్లు లెంకల సుజాత, ఎర్రవెల్లి మల్లమ్మ, మాజీ సర్పంచ్ కన్నెబోయిన ఉమారాణి, అన్నారు.సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మోత్కూరు మున్సిపాలిటీ లోని కొండగడప గ్రామంలో గత మూడు రోజులుగా మిరాకిల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న గ్రామీణ క్రీడోత్సవాలు బుధవారం నాడు ముగిశాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా రంగంలో ఒక్కటి, రెండు సార్లు ఓటమి చెందింతినే తచిపరి క్రీడలను గెలుపును నంది పలుకుతుందని తెలిపారు. ఈ కబడ్డీ పోటీలో పలు టీములు పోటీ పడగ హాలో బాయ్స్ టీమ్ మొదటి బహుమతి బొద్రాయి బజార్ టీమ్ ద్వితీయ బహుమతులు గెలుపొందాయి. ఈ సందర్భంగా గెపుపొందిన హాలో బాయ్స్ టీమ్ కెప్టెన్ కస్తూరి సందీప్ మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడా రంగంలో కూడా ముందుండి అవార్డుల సాధించా ల న్నారు. ఈ కార్యక్రమంలో ఆయా టీం సభ్యులు నోముల రమేష్ నేత, చాతరాశి కృష్ణ, ,తదితరులు పాల్గొన్నారు.





# ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో సందడే సందడి

## పుణ్యస్నానాల కోసం భారీగా తరలివస్తున్న భక్తులు

## ఒక్కరోజే మూడున్నర కోట్ల మంది పుణ్యస్నానాలు

**ప్రయాగ్‌రాజ్, జనవరి 15, (వార్తా వేదిక సూర్య):** ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ వేదికగా ప్రారంభమైన 'మహా కుంభమేళా'కు భక్తులు పోటెత్తుతున్నారు. ఉత్తరాయణ పుణ్యకాలంతో భక్తులు భారీగా తరలిచ్చారు. మంగళవారం మకర సంక్రాంతి పురస్కరించుకుని వివిధ అఖాడాల నుంచి వేలాదిగా వచ్చిన సాధువులు తొలి పుణ్య స్నానాలు ఆచరించారు. తెల్లవారుజామునే 3 గంటల సమయంలో బ్రహ్మ ముహూర్తంలో పుణ్యస్నానాలు ప్రారంభమయ్యాయి. నేడు ఒక్కరోజే దాదాపు 3.5 కోట్ల మంది భక్తులు త్రివేణి సంగమానికి తరలివచ్చినట్లు యూపీ ప్రభుత్వం వెల్లడించింది.

కుంభమేళా సమయంలో పుణ్యస్నానాలకు ప్రత్యేక స్థానముంది. పెద్ద సంఖ్యలో వివిధ అఖాడాల నుంచి సాధువులు తరలి వచ్చి సామూహిక స్నానాలు ఆచరిస్తారు. కేవలం కుంభమేళా సమయంలోనే వారు దర్శనమిస్తారు.


ఈ క్రమంలోనే మంగళవారం ఒంటినిండా భస్మాన్ని పూసుకుని ఈటెలు, త్రిశూలాలు చేతపట్టుకుని దమరుక నాదాల నడుమ వేలమంది నాగ సాధువులు ఊరేగింపుగా పుణ్యస్నానాలకు తరలివచ్చారు. తొలుత పంచాయతీ అఖాడా మహానిర్వాణీ, శంభు పంచాయతీ అటల్ అఖాడాకు చెందిన సాధువులు స్నానమాచరించారు. మహా కుంభమేళాలో 13 అఖాడాలు పాల్గొంటున్నాయి. మరోవైపు.. హెలికాప్టర్ల ద్వారా భక్తులపై పూలవర్షం కురిపించారు. మకర సంక్రాంతి సందర్భంగా పుణ్యస్నానాలు ఆచరించిన సాధువులు, భక్తులకు ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ 'ఎక్స్' వేదికగా అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకున్న యంత్రాంగానికి కృతజ్ఞతలు చెప్పారు. అయితే, మహా కుంభమేళా ఏర్పాట్లపై సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ పెదవి విరిచారు.

భారీ ఎత్తున ఏర్పాట్లు చేశామని ప్రభుత్వం చెబుతున్న మాటలు వాస్తవానికి దూరంగా ఉన్నాయని విమర్శించారు. తాగునీరు, ఆహారం, వసతి వంటి కనీస సౌకర్యాల కోసం భక్తులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.




# రోడ్డు ప్రమాదంలో శ్రీకాంత్ మృతి

**ఆత్మకూరు ఎం జనవరి 15, (వార్తా వేదిక సూర్య):** గ్రామంలో మేస్త్రి పని చేసే నిరుపేద కుటుంబానికి చెందిన కొండ ఆనంద్ ఏకైక కుమారుడు కొండ శ్రీకాంత్(27) అవివాహితుడు ప్రమాదవశత్తు రోడ్డు ప్రమాదంలో కూనూరు వద్ద ఆటో బోల్తా పడి మృతి చెందడం జరిగింది. మృతుని తండ్రి ఆనంద్ కూడా అనారోగ్యంతో బాధపడుతూ ఇంటికి పరిమితం కావడం, మృతుడు శ్రీకాంత్ హైదరాబాద్ లో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తుండడం అనుకోకుండా రాత్రి రోడ్డు ప్రమాదంలో కొడుకును కోల్పోయి దిక్కు తోచక కన్నీటి పర్యంతం అవుతూ ఆర్థిక సహకారం కోసం ఎదురు చూస్తూ న్నారు కావున ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.



# మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావేశం

## డిపిఓ,మండల స్పెషల్ ఆఫీసర్ సునంద


**భూదాన్ పోచంపల్లి, జనవరి 15, (వార్తా వేదిక సూర్య):** మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో జరిగిన సన్నద్ధత సమావేశంలో డిపిఓమండల ప్రత్యేక అధికారి సునంద హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 26న రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాలను ప్రవేశపెట్టబోతుందని తెలిపారు.



ఇందిర ఇళ్ళు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, పథకాలకు సంబంధించి ప్రజా పాలన దరఖాస్తుల ద్వారా అందుబాటులో ఉన్న సమాచారాన్ని గురించి సమావేశంలో మాట్లాడారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా తగిన చర్య తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాపర్తి భాస్కర్ గౌడ్, ఇంచార్జ్ తహసిల్దార్ నాగేశ్వరరావు, ఎంపీ ఓ మజీద్, మండల వ్యవసాయ అధికారిని శైలజ ఏపీవో కృష్ణమూర్తి, గ్రామపంచాయతీ కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**వలిగొండ, జనవరి 15, (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో మీసాల తరుణ్ యూత్ కాంగ్రెస్ కార్యకర్త అకాల మరణం కారణంగా వలిగొండ




మండల కమిటీ మరియు వర్కట్పల్లి గ్రామ మరియు యూత్ కమిటీ సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం కింద 10,000/- రూపాయలు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, మండల కో కన్వీనర్ బద్దం సంజీవరెడ్డి, మండల నాయకులు కాసుల వెంకన్న, కొండూరు సాయి, గ్రామ శాఖ మాడుగుల గిరిబాబు, మండల యూత్ ఉపాధ్యక్షులు బంగారి మహిపాల్, బందారపు రవీందర్, శంకరయ్య , రాఘవరెడ్డి , శంకరయ్య , బలరాం రెడ్డి, కందుకూరు వంశీ, రవి, రామకృష్ణ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుంకిశాలలో ఆర్థిక సహాయం అందజేత

**వలిగొండ, జనవరి 15, (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సుంకిశాల గ్రామానికి చెందిన కీ. శే. రాచమళ్ళ లింగయ్య గారు అనారోగ్యంతో మరణించినారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ గణేష్ యూత్ సభ్యులు నగదు రు 9000/- రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈకార్యక్రమంలో గణేష్ యూత్ సభ్యులు చెరుకు చంద్రశేఖర్ గౌడ్, బొక్క ఉపేందర్ రెడ్డి, భీమిడి నిఖిల్ రెడ్డి, కొమ్మగాని వినయ్ కుమార్ గౌడ్, మద నవీన్ కుమార్ గౌడ్, భీమిడీ ప్రవీణ్ రెడ్డి, బొక్క కార్తీక్ రెడ్డి, చిలుగురి దివాకర్ రెడ్డి, నా ఖ జావీద్, ఇతప బలరాం, కోమల్ల శాంతి స్వరూప్, జిట్టాగోని నాగరాజు, చిలుగురి విజేందర్ రెడ్డి, కొమ్మగాని నిఖిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# క్రీడాకారులకు షీల్డ్ బహుకరణ చేసిన స్ఫూర్తి కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

**సంస్థాన్ నారాయణపురం,జనవరి 15, (వార్తా వేదిక సూర్య):** గత వారం రోజులు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ షీల్డ్ బహుకరణ స్ఫూర్తి కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ చేతుల మీదగా ఇవ్వడం జరిగింది అనంతరం చైర్మన్ రాపర్తి సురేష్ స్నేహపూర్వక క్రీడోత్సవాలను దిగ్విజయంగా కొనసాగిస్తూ గ్రామాలలో ఉండే యువకులకు నూతన ఉత్సాహం కల్పిస్తూ మంచి మార్గాల తెలుసుకొని నేటి యువత పెడదారిన పట్టకుండా గ్రామీణ ప్రాంతాలలో క్రీడాలు నిర్వహించడం ద్వారా తన మెదడుకు బలమైన ఆలోచన పెంపొందిస్తూ శారీరిక వ్యాయామం ధృడపడుతుందని ఆట ఆడమే గొప్పతనం కాదు ఆటలో తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించినప్పుడు పదిమందికి ఉపయోగపడేలా ఉండాలి అప్పుడే తన ప్రతిభను గుర్తించగలుగుతారు నేటి సమాజంలో ప్రత్యేకమైనటువంటిది క్రీడారంగం క్రీడార రంగంలో చిన్నప్పటినుండి తన ప్రాణం పోయే వరకు ఒక మనిషి క్రీడాకారుడే ఏదో ఒక పనిలో కూడా ఓ క్రీడారంగమే అలాంటి వారిని మనం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది ఈ టీంలో భాగంగా టీమ్ ఆఫ్ ఫైటర్స్ మరియు జనగాం టీవీ తలపడగా జనగాం టీం విజేతగా నిలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీల్ల లింగస్వామి గౌడ్ చిమీర్యాల మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి నీళ్ల శ్రీధర్ బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చెలివేరు బిక్షం పాశం రాము తండా వెంకటేష్ వెంపాటి రాజేష్ ఉప్పల రమేష్ మల్లపల్లి రంగారెడ్డి మరియు టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.








## విజేతలకు బహుమతులు ప్రధానం

**భూదాన్ పోచంపల్లి,జనవరి 15, (వార్తా వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని లక్ష్మణ్ నగర్ కాలనీలో సంక్రాంతి పర్వదిన సందర్భంగా మహిళలకు రంగవల్లుల పోటీలను నిర్వహించారు. బుధవారం ముగ్గుల పోటీలలో విజేతలకు మార్కండేశ్వర దేవాలయ చైర్మన్ సీత సత్యనారాయణ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ సొసైటీ, అధ్యక్షుడు గంజి బసవలింగం ,ఉపాధ్యక్షులు భోగ విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గుర్రం కృష్ణ, ప్రతినిధులు చక్రాల నరసింహ, భోగ శేఖర్, వనం వెంకటేశం, ఈపూరి బాలయ్య, గుండు బాల నరసింహ, సీత పాండు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రిని కలసిన ఎమ్మెల్యే మందుల సామేల్

**మోత్కూరు,జనవరి 15, (వార్తా వేదిక సూర్య):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రేవంత్ రెడ్డిని మంగళవారం నాడు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దావోస్ పర్యటన వెళ్తున్న ముఖ్యమంత్రి రేవంత్ టెడ్డి తన పర్యటనను విజయవంతం ముగించుకొని తిరిగి రావాలని కోరారు.

## బీజేఎంసీలో రేషన్ కార్డుల సర్వేపై శిక్షణ కార్యక్రమం ప్రారంభం


**గండిపేట్, జనవరి 15( వార్తా వేదిక సూర్య):** తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు సంక్షేమ పథకాలను చేరువ చేసేందుకు చొరవతో పని చేస్తున్నట్లు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్




గౌడ్ అన్నారు. బుధవారం కార్పోరేషన్ కార్యాలయంలో మేయర్ అధ్యక్షతన ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల లబ్ధిదారుల సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మద్దెల లతా ప్రేమ్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో సంక్షేమ కార్యక్రమాన్ని అందించేందుకు చొరవ చూపడం జరుగుతుందని వివరించారు. ఈ మేరకు అందరూ సహకరించాలని తెలిపారు. అనంతరం కమీషనర్ బి. శరత్ చంద్ర సర్వేపై ప్రభుత్వ మార్గదర్శకాలు వివరించారు. వార్డ్ ఆఫీసర్, ఫీల్డ్ వేరిఫికేషన్ ఆఫీసర్ అన్ని నియమ నిబంధనలు తెలుసుకొని తప్పులు లేకుండా సర్వే చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ కార్పొరేటర్లు, వివిధ సెక్షన్ ల అధికారులు, సూపర్ వైజర్ ఆఫీసర్లు, వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## భువనగిరి తహసిల్దారు కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**యాదాద్రి భువనగిరి బ్యూరో, (వార్తా వేదిక సూర్య):** భువనగిరి తహసీల్దార్ కార్యాలయాని జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు అస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల రికార్డ్‌లను మరియు రైతు భరోసా రికార్డ్‌లను పరిశీలించారు. ఇటువంటి ఫిర్యాదులు లేకుండా పారదర్శకంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు సాయంత్రం వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.





## మణికొండ మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే, రేషన్ కార్డుల సర్వేపై శిక్షణ కార్యక్రమం ప్రారంభం

**గండిపేట్, టవార్త వేదిక సూర్య) :** తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల సర్వే, రేషన్ కార్డుల కోసం సర్వే చేపట్టడం జరుగుతుందని మణికొండ మున్సి పాలిటీ చైర్మెన్ కస్తూరి నరేందర్ అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు మణికొండ మున్సిపల్ కార్యాలయంలో చైర్మెన్ కస్తూరి నరేందర్ అధ్యక్షతన కమీషనర్ ప్రదీప్ కుమార్ ఆధ్వ ర్యంలో రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికపై రేపటి నుంచి వార్డుల వారిగా అధికారులు ఎంపిక ప్రక్రియపై విధి విధానాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు హాజరైన పాలకవర్గ సభ్యులు కో ఆప్షన్ సభ్యులు, అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ కస్తూరి నరేందర్ మాట్లాడుతూ ప్రజలకు సర్వేకు సహకరించాలన్నారు. అధికారులు ఇంటి వద్దకు సర్వే కోసం వస్తే వారికి అందించాలని అన్నారు.



## జిల్లాలో పనిచేస్తున్న 11 మంది ఏ.యస్.ఐలకు, యస్.ఐ లుగా పదోన్నతి

### పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విధంగా పనిచేయాలి.

### పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి : జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ జిల్లా ప్రతినిధి,(వార్త వేదిక సూర్య):** పదోన్నతి పొందిన యస్.ఐ.లకు పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని క్రమ శిక్షణతో, బాధ్యతగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ పోలీస్ శాఖ పై ప్రజల్లో నమ్మకం పెరిగే విధంగా పని చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ సూచించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో 11 మంది ఏ.యస్.ఐలకు, యస్.ఐ లుగా పదోన్నతి పొందిన సందర్బంగా జిల్లా ఎస్పీ గారు స్టార్ లు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యస్.పి శరత్ చంద్రపవర్ మాట్లాడుతూ పదోన్నతితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని, ప్రజలతో మమేకం అవుతూ బాధ్యతతో పని చేసి ప్రజల యొక్క మన్ననలు పొందే విధంగా పని చేయాలి అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాద పూర్వకంగా ఉంటూ వారి యొక్క సమస్యల అడిగి తెలుసుకొని బాధితులకు సరిఅయిన న్యాయం జరిగే విదంగా పనిచేయాలని అన్నారు. అప్పుడే పోలీస్ శాఖకు గౌరవం వస్తుందని, దానిని పెంపొందే దిశగా పనిచేసి నల్లగొండ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజ్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, (వార్త వేదిక సూర్య):** పేద వర్గాలు, కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు, బుధవారం నల్గొండ పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తో కలిసి నల్లగొండ పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం (ఐ ఎన్ టియుసి)-2025 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంఘానికి, కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టియుసి జిల్లా మాజీ కార్యదర్శి, ముఖ్య సలహాదారు ఎండి మహమూద్, పట్టణ అధ్యక్షుడు సోలిపురం శంభు రెడ్డి, ఉపాధ్యక్షుడు పోతపాక సహదేవ, కోశాధికారి ఎస్కె గౌస్, ప్రధాన కార్యదర్శి బొజ్జ నాగరాజు, కార్యదర్శి పెరిక నరసింహా, సహాయ కార్యదర్శి కొమ్మనబోయిన మల్లయ్యతో పాటు సలహాదారులు, సభ్యులు డి.యాదయ్య, గాదపాక వీరయ్య, జీడిమడ్ల యాదయ్య, కొండా రాములు, సిహెచ్ మహేష్, ఆర్.కిరణ్ కుమార్, వజ్జ నరసింహ, పోతేపాక యాదయ్య, బోడ సోములు తదితరులు పాల్గొన్నారు.



## కుమ్మర సంఘం గ్రామ అధ్యక్షునిగా నాగాయపల్లి మల్లేష్

**తుర్కపల్లి, జనవరి 15, (వార్తా వేదిక సూర్య):** తుర్కపల్లి మండలంలోని గంధ మల్ల గ్రామంలో బుధవారం నాడు కుమ్మర సంఘం గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాగాయపల్లి మల్లేష్‌ను గంధమల్ల కుమ్మర సంఘం గ్రామ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తనను గ్రామ కమిటీ అధ్యక్షునిగా ఎన్నుకున్న కమిటీ సభ్యులకు,కుమ్మర సంఘానికి నాగాయపల్లి మల్లేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కమిటీలో ఉపాధ్యక్షులుగా ఆలేటి కిష్టయ్య, ఆలేటి బాలరాజ్, ప్రధాన కార్యదర్శిగా నాగాయపల్లి బిక్షపతి, కోశాధికారిగా నాగాయపల్లి వెంకటేష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మర సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**యాదాద్రి భువనగిరి బ్యూరో,జనవరి 15, (వార్తా వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్ల రికార్డులను తప్పులు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించాలని యాదాద్రి భువనగిరి





జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధవారం జిల్లాలోని యాదగిరి గుట్ట, రాజాపేట, ఆలేరు మండలాల్లోగల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, ఇందిరమ్మ ఇండ్ల రికార్డ్‌లను మరియు రైతు భరోసా రికార్డ్‌లను పరిశీలించారు. అధికారులందరూ నిబద్ధతతో పని చేయాలన్నారు. పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని, డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పుడు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈరోజు సాయంత్రం వరకు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ముగిసిన సంక్రాంతి గ్రామీణ క్రీడోత్సవాలు

**ఆత్మకూర్, జనవరి 15, (వార్తా వేదిక సూర్య):** నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో శ్రీమతి శ్రీ మేకల ప్రియాంక వెంకటరెడ్డి సహకారంతో 14,15 తేదీలలో నిర్వహించిన సంక్రాంతి గ్రామీణ క్రీడోత్సవాలలో భాగంగా ఫైనల్ మ్యాచ్‌లో నేతాజీ యువజన మండలి టీం ప్రథమ బహుమతి గెలుపొందడం జరిగింది. అదేవిధంగా ద్వితీయు బహుమతి పోలీస్ ఆర్మీ టీం గెలుపొందడం జరిగింది. గెలుపొందిన ఇరు జట్లకు నేతాజీ యువజన మండలి అధ్యక్షా కార్యదర్శులు ప్రతికంఠం శంతన్ రాజు, ఎలిమినేటి మురళి,మాజీ అధ్యక్షులు చేర్కు శ్రీను, పోతగాని మల్లేశంగౌడ్, దొంతర బోయిన భాస్కర్, అరె వెంకన్న, అఖిల పక్ష నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు అభినందించడం జరిగింది.






# లారీ ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి

**దేవరకొండ జనవరి 15 (వార్త వేదిక సూర్య):** 14వ తేదీ మంగళవారం నాడు సాయంత్రం 6 గంటలకు సూరపల్లి గ్రామం గుడిపల్లి మండలం కు చెందిన మారేపల్లి ప్రేమ్ కుమార్ తండ్రి పిలుపు వయసు 27 సంవత్సరాలు అను ఇతను చిలకమర్రిలో గల విజయ వర్ధన్ కాటన్ మిల్లులో సూపర్వైజర్‌గా పని చేయుచున్నాడు ఇతడు అందులో పని చేయు బీహార్ రాష్ట్రానికి చెందిన అర్జున్ సహాని తో కలిసి తన బైక్ పైన పనిమీద TVN రెడ్డి కాటన్ మిల్లు వద్దకు వెళ్లి అక్కడ పని ముగించుకొని తిరిగి అదే బైక్ పైన కొండమల్లేపల్లికి వస్తుండగా మార్గమధ్యలో సాయంత్రం 6:30 గంటలకు సమయంలో హైదరాబాదు రోడ్డు భారత్ పెట్రోల్ బంకు దగ్గర గల మూల మలుపు వద్దకు చేరుకున్న సమయంలో కొండమల్లేపల్లి వైపు నుండి



వస్తున్న లారీ ఎంహెచ్ 40 సీఎం 2287 గల లారీ డ్రైవర్ తన లారీని అతివేగంగా అజాగ్రత్తగా నడిపి అదుపు చేయలేక మృతులు ఇద్దరు ప్రయాణిస్తున్న బైక్ కు ఎదురుగా బలంగా ఢీకొట్టగా ఇద్దరికీ తలలకు మరియు ఇతర శరీర భాగాలకు తీవ్ర రక్త గాయాలై అక్కడక్కడ చనిపోయినాడు ఇట్టి విషయం గురించి మృతుడు ప్రేమ్ కుమార్ తండ్రి అయిన మారేపల్లి పిలుపు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తూ కేసు నమోదు చేశామని కొండమల్లేపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం వారి మృతుల బాడీలను వారి కుటుంబ సభ్యులకుఅప్పజెప్పడం జరిగినది

## ఎమ్మార్పీఎస్ చింతకుంట్ల గ్రామంలో
# నూతన కమిటీ ఎన్నిక

**దేవరకొండ జనవరి 15 (వార్త వేదిక సూర్య):**
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు " వేల గొంతులు-లక్ష డబ్బులు" పిలుపులో భాగంగా కొండమల్లేపల్లి మండలం పరిధిలోని చింతకుంట్ల గ్రామంలోఎమ్మార్పీఎస్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సమావేశానికి కొండమల్లేపల్లి మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎదుల ఎల్లయ్య



ఆధ్వర్యంలో బుధవారం నాడు చింతకుంట్ల గ్రామంలో నూతన కమిటీని వేయడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షులుగ వస్కుల శ్రీనివాస్ మాదిగ, ఉపాధ్యక్షులుగా అందుగుల శ్రీను మాదిగ, ప్రధాన కార్యదర్శిగా మైనం శ్రీను మాదిగ, సహాయ కార్యదర్శిగా నల్ల ఆదాము మాదిగ, కోశాధికారిగా ఇరిగి నగేష్ మాదిగ,ప్రచార కార్యదర్శులుగా పంది నగేష్ మాదిగ, ఎద్దుల శ్రీనివాస్ మాదిగ, ప్రచార కార్యదర్శులుగా పంది వెంకటయ్య మాదిగ, మారుపాక రాములు మాదిగ, డప్పు కళాకారులుగా పంది అనిల్ మాదిగ, ఎదుల గణేష్ మాదిగ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రచార కార్యదర్శి ఆదిరాల రమేష్ మాదిగ, నియోజకవర్గ సలహాదారులు పంది శ్రీను( మాజీ సర్పంచ్)మాదిగ, మండల కార్యదర్శి పంది అనిల్ మాదిగ, బిక్షమయ్య, యేసయ్య, పెద్ద అంజయ్య, పంది అంజయ్య, ఏడుకొండలు, కిరణ్ కుమార్, పంది సాయిలు ఎమ్మార్పీఎస్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## కొండమల్లేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఏరుకొండ రాము జన్మదిన వేడుకల్లో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**దేవరకొండ జనవరి 15, (వార్తా వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండలానికి చెందిన కొండమల్లేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేరుకొండ రాము జన్మదిన వేడుకల్లో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారు మాట్లాడుతూ రాము మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆ



భగవంతుని వేడుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జమున మాధవరెడ్డి నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఎస్ సిరాజ్ రు కుమా రెడ్డి విజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ టౌన్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

**నల్లగొండ టౌన్, జనవరి 15 (వార్తా వేదిక సూర్య):**
సంక్రాంతి పండుగ సందర్భంగా నల్లగొండ టౌన్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో మూడో వార్డు, నాలుగో వార్డు కు సంబంధించిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడలలో మొదటి బహుమతి పాతపల్లె మేకల రమేష్ అండ్ టీం, రెండో బహుమతి మేకల లవకుశ గాలి శ్రీకాంత్, మూడో బహుమతి శేషమ్మ గూడెం టీం గెలుపొందారు. ఈ సందర్భంగా నల్లగొండ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగాలి నాగరాజు, కోమటిరెడ్డి సేవా సమితి అధ్యక్షులు మేకల



కృష్ణయ్య మాట్లాడుతూ.. యువకులు క్రీడలు విజ్ఞానము, వినయ విధేయతతో లక్ష్యం నెరవేర్చుకొనుటకు కష్టపడి విజయాన్ని సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాలి నాగరాజు నల్లగొండ టౌన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మరియు గాలి రాములు, బోగరి బిక్షం, భుత్తల సైదులు,ఎస్కే కైరుద్దీన్, గాదరి సైదులు, మేకల శంకర్, గాలి శ్రీకాంత్, 'మేకల లవకుశ మొదలగు వారు పాల్గొని విజయవంతం చేశారు.

# సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు

### రాష్ట్ర సమగ్ర అభివృద్ధికై ప్రజా పోరాటాలకు పిలుపు

### సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి.

### నల్లగొండలో సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ

**నల్లగొండ టౌన్, జనవరి 15 (వార్తా వేదిక సూర్య):**
సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు రాష్ట్ర సమగ్ర అభివృద్ధికై ప్రజా పోరాటాలకు పిలుపు. అని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. జనవరి 25-28, సంగారెడ్డి పట్టణంలో జరగనున్నసిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల పోస్టులను నల్లగొండ పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవన్లో బుధవారం ఆ పార్టీ శ్రేణులు తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఉద్యమాల దిక్సూచి, పోరాటాల సారధి, కష్టజీవుల గొంతుక సిపిఐ (యం). తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు. 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరగనున్నాయని పేర్కొన్నారు. 25న ప్రజాప్రదర్శన బహిరంగ సభ సంగారెడ్డి లోని పీఎస్ఆర్ గ్రౌండ్స్ లో ఉంటుందని, పార్టీ కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు వేలాదిగా తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో ఎక్కడైనాప్రజలు సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నా అక్కడ, ఆ ప్రజల పక్షాన నికరంగా నిలబడే పోరుకెరటం సీపీఎం అని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడి దశాబ్ద కాలం గడిచినా ప్రజల సమస్యలు మాత్రం తీరలేదు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి జిల్లాలో ఉన్న డిండి ఎత్తిపోతలు నక్కలపల్లి గండి, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసి సుమారు నాలుగు లక్షల ఎకరాలకు నీరు నుంచే ప్రాజెక్టులను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

కొలువులురాక నిరుద్యోగ యువత ఎదురుచూపులు చూస్తోంది. కూలీలు, అసంఘటితరంగ కార్మికుల బతుకులు దయనీయంగా ఉన్నాయి. కౌలు రైతులను గుర్తించడానికి ప్రభుత్వం సిద్ధపడలేదు. వృత్తిదారులు సమస్యల ఊబిలో కూరుకుపోయినారు: ఒక్కరేమిటి అన్ని రంగాల ప్రజలు సంక్షోభంలో ఉన్నారు.నిరంకుశంగా.పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిరస్కరించి ఆరు గ్యారెంటీలు, అనేక వాగ్దానాలు నమ్మి ప్రజలుకాంగ్రెసు గెలిపిస్తే ప్రభుత్వం మారింది తప్ప ప్రజల సమస్యలు పరిష్కారం కావడంలేదు. పేదలు తలదాచుకోడానికి జానెడు జాగా లేక అల్లాడిపోతుంటే ఇండ్ల స్థలాల కోసం పోరాటం

చేసింది సిపిఎం. నేటికీ అనేక జిల్లాల్లో పోరాడుతున్నది. భూపోరాటం నడిపింది. ప్రభుత్వ భూములను

పేదలకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని నిలదీసింది. నిర్వాసితులకు అండగా నిలిచింది. లగచర్లలో ప్రజల పక్షాన నిలిచి విజయం సాధించింది. గిరిజనులకు వెన్నుదన్నుగా నిలిచింది. పోడు సాగుదారు హక్కు పత్రాల సాధన పోరాటంలో అగ్రభాగాన నిలిచింది. ఆదివాసీల అటవీహక్కులకై పోరాటం చేసింది. కార్మిక హక్కులరక్షణ కోసం, రైతాంగానికి ఇచ్చిన హామీల అమలు కోసం, అందరికీ ఉచిత ఆరోగ్యాన్ని అందింప్రజారోగ్య వ్యవస్థ బలోపేతం కోసం, వ్యవసాయ కూలీల, అసంఘటితరంగ కార్మికుల కనీస వేతన చట్టాల అమలు కోసం, ప్రజలను సమీకరించి ఉద్యమాల సారధిగా సిపిఐఎం నిలబడింది.

ప్రస్తుత ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు చేస్తామని ప్రకటించి సంవత్సరకాలం పూర్తి చేసుకుంది. ఇచ్చిన హామీ ప్రకారం ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా డిండి ప్రాజెక్టుకు డిపిఆర్ అమలు చేస్తూ పట్టించింది. సిపిఐఎం పోరాట ఫలితంగా నేడు డిండి ప్రాజెక్టు పనులు ప్రారంభమవుతున్నాయని వెంటనే పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. దిండి ప్రాజెక్టు ద్వారా మహబూబ్నగర్ రంగారెడ్డి నల్లగొండ జిల్లాల ఆయకట్టుకు లాభం జరుగుతుందని పేర్కొన్నారు. డిండి ప్రాజెక్టుకు డిపిఆర్ ఆమోదించడం పట్ల సిపిఐఎం హర్షం వ్యక్తం చేస్తుందని చెప్పారు. మూసి ఆయకట్టు సుమారు 70 వేల నుంచి లక్ష ఎకరాలు ఉంటుందని ప్రభుత్వం




మూసి ప్రాజెక్టుకు బడ్జెట్ కేటాయింపులు చేస్తామని మురికిని తొలగించి మంచినీటిని అందిస్తామని ప్రకటించడం పట్ల స్వాగతిస్తున్నామని చెప్పారు. నల్లగొండ జిల్లాలో విషపు నీటిని ప్రారదోలి, గోదావరి, కృష్ణ జలాలతో మూసీ నదిని అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణానికి ప్రకటించిన విధంగా డిపిఆర్ ను సిద్ధం చేసి నిధులు కేటాయించి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు. సిపిఐఎం ప్రజా ఉద్యమాల అనంతరం ప్రభుత్వం స్పందించి గత ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను కేటాయిస్తామన్నారు. వెంటనే అర్హులైన లబ్ధిదారులకు గుర్తించి ఇళ్లను కేటాయించి లబ్ధిదారులకు ఇండ్లలోకి పంపాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని పేద బడుగు బలహీన వర్గాలకు ఇంటి నిర్మాణాలు చేపట్టి ఇస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి ఇంటి నిర్మాణం చేస్తామని ప్రకటించారు. ఆ దిశలో మొదటగా స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణం చేసి ఇస్తామని చెబుతున్నారు, స్థలం లేని పేదల ను సైతం గుర్తించి వెంటనే స్థలాలను కేటాయించి ఇంటి నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఎన్నికల్లో వచ్చిన 6 గ్యారంటీ స్కీములను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు.రైతు రుణమాఫీ రాష్ట్రంలో 42 లక్షల రైతులకు చేస్తామన్నారు. ఇప్పటికీ కేవలం 22 లక్షల రైతులకు మాత్రమే రుణమాఫీ అయిందని చెప్పారు. మిగిలిన రైతులందరికీ వెంటనే నిధులు కేటాయించి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. 400 కోట్లు మంజూరు చేసినట్లు చెబుతున్నప్పటికీ ఎక్కడ అమలు జరిగినట్లు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించారు ఇప్పుడు ఉపాధి హామీలో 20 రోజులు పని చేసిన వారికే ఇస్తామని నిబంధనలు పెడుతున్నారు భూమిలేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలని ఆయన కోరారు.కేంద్రంలో మోడీ సర్కార్ నూతన ఆర్థిక విధానాలను నయా ఉదారవాద విధానాలను చాలా వేగవంతంగా అమలు చేస్తుంది కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతున్నది అంబానీ ఆ దానిలో సర్కార్గా మోడీ సర్కార్ మారింది ఇందులో భాగమే ఆదాని లంచాల బాగోతం ప్రజల్ని ఇక్కట్ల పాలు చేస్తూ అసమానతలు పెంచుతుంది పెట్రోల్ డీజిల్ గ్యాస్ రోజువారి వాడుకునే సరుకుల ధరలు విపరీతంగా పెంచి బతకలేని దుర్భర స్థితిలోకి ప్రజలు నట్టేస్తున్నది మన మూలుగాలను పీల్చి కార్పొ




రేట్లు బలిసేలా చేస్తున్నది. ప్రజలను అభద్రతలోకి నెట్టివేసింది. వికసిత భారత్ అంటూ అందమైన పదాలు చెబుతూప్రజలను సమస్యల ఊబిల్లో ముంచేస్తున్నది. ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్లకు దోచి పెడుతున్నది. అవినీతి, ఆశ్రిత పక్షపాతంతో దేశాన్ని పాలకులు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. మీడియానుచెప్పు చేతల్లో పెట్టుకొని ప్రజల సమస్యలు చర్చనీయాంశం కాకుండా చేస్తున్నది.

అందుకే మన సమస్యలుపరిష్కరించబడాలంటే ఉద్యమాలు, పోరాటాలే మార్గం అని అన్నారు.

### అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజాసమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తున్నది : సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజాసమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు..అన్ని వర్గాల ప్రజల్లో క్రమంగా అసంతృప్తి పెరుగుతున్నదని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో ఒకటి రెండు అమలుచేసి మిగతా సమస్యల గురించి మీనమేషాలు లెక్కిస్తున్నదని విమర్శించారు రైతులు, కార్మికులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో తాత్సారం చేస్తున్నది. 'ఆర్థిక విధానాల్లో మాత్రం బిజేపి, కాంగ్రెస్ పార్టీలకు తేడా కనపడటంలేదు.మతోన్మాదంపై అవకాశవాద వైఖరితో ఉంటున్నది. కేంద్ర వివక్షపై గానీ, బిజెపి విభజన రాజకీయాలపై గానీ మెతకగా. వ్యవహరిస్తున్నది. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పరస్పరం ఆరోపణలు, ప్రత్యారోపణలు తప్ప,ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్న బీజేపీ ప్రమాదాన్ని విస్మరిస్తున్నారు.

విద్యార్థి, యువజన, మహిళ, వృత్తిదారులు, వ్యవసాయ కూలీలు, రైతులు, అసంఘటితరంగ

కార్మికులు, మధ్యతరగతి ఉద్యోగులు, మహిళలు, మైనారిటీలు అన్ని రంగాల ప్రజల సమస్యలపై నిరంతరం ప్రజా ఉద్యమాలకు సారధ్యం వహించి సిపిఐ(యం) నడుపుతున్నది. ప్రజల మధ్య సామరస్యపూరిత వాతావరణాన్నిదెబ్బతీసే మతోన్మాదంపై నికరంగా పోరు సలుపుతున్నదని, లౌకిక ప్రజాస్వామ్య భారతం కోసం పాటుపడుతున్నదని అన్నారు. ప్రజలు,ప్రజాతంత్రవాదులు, లౌకిక వాదులు, మేధావులు ప్రతి ఒక్కరు సిపిఐ(యం) పార్టీకి

చేదోడుగా నిలుస్తూ లౌకిక ప్రజాస్వామిక విలువల రక్షణకు పాటుపడాలని ప్రజా ఉద్యమాలకు అండగా నిలవాలని ఆయన కోరారు. దేశ రాష్ట్ర ఆర్థిక, రాజకీయ, సామాజిక సమస్యలను చర్చించిరాబోయేకాలంలోనిర్వహించబోయే ఉద్యమాలు, పోరాటాలకు ప్రణాళిక రూపొందించుకోవడానికి రాష్ట్రమహాసభలను నిర్వహిస్తున్నది. రాష్ట్ర భవిష్యత్తుకు దిక్సూచిగా నిలవనున్న ఈ మహాసభలను జయప్రద చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాషం, పాలడుగు నాగార్జున , వి వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళి, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పాల్గొన్నారు.

# శ్రీ ఇదమ తల్లి అమ్మ వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ జనవరి 15, (వార్త వేదిక సూర్య):**
సంక్రాంతి పండుగ సందర్భంగా బుధవారం నాడు దేవరకొండ మండల పరిధిలోని ఇద్దంపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ ఇదమ తల్లి అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి,అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

సూర్యుని మకర సంక్రమణంతో కొత్త వెలుగులు, వాకిట్లో ముగ్గులు,రైతన్నల ఇంట పాడిపంటలు, పండుగ వేళ ప్రతి కుటుంబానికి సుఖశాంతులు వర్ధిల్లుతూ అందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ నెల 26వ తేదీన రైతు భరోసా పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి 6000 రూపాయల చొప్పున నేరుగా రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయబోతున్నాం. ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ శిరాజ్ ఖాన్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి, మాజీ



మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,మాజీ ఎంపీపీలు భవాని పవన్ కుమార్,సర్వయ్యా, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,నియోజక వర్గ మహిళ అధ్యక్షురాలు మాల్ రెడ్డి శ్రీలత రవీందర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్



నాయక్,మాజీ సర్పంచ్ మాల్ రెడ్డి రవీందర్ రెడ్డి,గిరి,మల్లా రెడ్డి,చైర్మన్ నారయ్య ,వైస్ చైర్మన్ పిల్లి జంగయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు విఠల్ రెడ్డి,ఆంధ్ర రాజేష్, మాల్ రెడ్డి రంగా రెడ్డి,రామ కృష్ణ,పిల్లి పర్వతాలు, SK అజుమ్, పందుల వెంకటయ్య, రాము,శ్రీనివాస్ రెడ్డి, పందుల నర్సింహా,పిల్లి తిరుపతి,నాగరాజు, నిరుకంటి వాసు,ముత్తయ్య,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. జనవరి 15(వార్త వేదిక సూర్య):**
రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను నల్గొండ జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఇందుకుగాను పక్కా ప్రణాళిక తో గ్రామాలకు వెళ్లాలని అన్నారు .ఈ నాలుగు పథకాలను రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలు చేయనున్న దృష్ట్యా ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఆయా పథకాల కు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన, గ్రామసభల నిర్వహణ, అర్హుల జాబితా ఆమోదం వంటివి పూర్తి చేయాలని చెప్పారు .ఈ పథకాల పకడ్బందీ అమలు కోసం నియోజకవర్గాల వారిగా ప్రత్యేక అధికారులను నియమించడమే కాకుండా ,జిల్లా అధికారులు మండల స్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించే విధంగా ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు .రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల అమలుపై బుధవారం ఆమె ఉదయాదిత్య భవన్లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ నాలుగు ప్రాధాన్యత పథకాల అమలుకు సూచనలు ఇస్తూ ,ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ఈ పథకాలను అమలు చేయాలని చెప్పారు. రైతు భరోసాకి సంబంధించి భూభారతి పోర్టల్ నుండి పట్టాదారు పాసుపుస్తకాలు కలిగి ఉన్న వారి వివరాలన్నిటిని హార్డ్ కాపీలను మండల వ్యవసాయ అధికారికి డేటా ఇవ్వడం జరుగుతుందని, మండల వ్యవసాయ అధికారి ,తహసిల్దారులు బుధవారమే సంబంధిత డేటాను డౌన్లోడ్ చేసుకొని ఈనెల 16 నుండి 20 వరకు గ్రామాలలో సర్వే నంబరు వారిగా సర్వే చేసి వ్యవసాయానికి యోగ్యం కాని భూములను గుర్తించే పనిని



చేయాలని ఆదేశించారు .ఈ బృందంలో వ్యవసాయ విస్తరణ అధికారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లేదా ఎవరైనా ఒక రెవెన్యూ అధికారి ఉండాలని , వీరు వ్యవసాయయోగ్యం కానీ భూములను కేటగిరి వారిగా నమోదు చేయాలని, ఇందులో లే అవుట్లు, ప్లాట్లు, ఇండ్లు ,రాళ్లు రప్పలు, గుట్టలున్న భూములు, తదితర భూములను ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం గుర్తించి ప్రభుత్వం పంపించిన ప్రొఫార్మాలో నింపాలని ఆదేశించారు. దీనిని తహసిల్దారు, వ్యవసాయ అధికారి ధ్రువీకరించాలన్నారు. ఈనెల 21 నుండి 24 వరకు గ్రామపంచాయతీ వారిగా గ్రామసభలు నిర్వహించి ఇలా గుర్తించిన వ్యవసాయానికి యోగ్యం కాని భూముల చదివి వినిపించి ఆమోదం తీసుకోవాలని ,అదే సమయంలో ఎప్పటికప్పుడు డేటాను ఆన్లైన్ చేయాలని తెలిపారు. ఈనెల 25న జిల్లా ఇన్చార్జి మంత్రితో అర్హుల జాబితా ఆమోదం తీసుకుని, ఈనెల 26 నుండి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 2023- 24 సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద కనీసం 20 రోజులు పని చేసిన వారి జాబితా రాష్ట్రస్థాయి నుండి గ్రామసభల నిర్వహణలోపు వస్తుందని, ఆ జాబితాను గ్రామసభల్లో చదివి వినిపించి ఆ జాబితా పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే పది రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు.నూతన రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులన్నింటిని గ్రామసభల్లో చదివి వినిపించి ఆమోదం తీసుకోవాలని, ఈనెల 26న కనీసం 10% నూతన రేషన్ కార్డులు ఇవ్వాల్సి ఉంటుందని ఆ విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో అర్హత పొందిన ఆన్లైన్ డేటా జాబితాను రెండు రోజుల్లో సూపర్ చెక్ పూర్తి చేయాలని, అలాగే ఏదైనా గ్రామం, మండలానికి సంబంధించి బదిలాయించే దరఖాస్తులను సైతం ఈనెల 17 లోగా పూర్తి చేయాలని చెప్పారు. ఈనెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో ప్రాధాన్యత క్రమంలో లబ్ధిదారుల జాబితాను ఆమోదించాలని, అనంతరం జిల్లా ఇన్చార్జి మంత్రితో జాబితాను ఆమోదించి పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని ఆమె వెల్లడించారు .రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్డిఏ శేఖర్ రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి శ్రావణ్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు.






## ఈ ప్రభుత్వం ప్రాజెక్టులను పూర్తి చేస్తుందనే నమ్మకం ఉంది

**ప్రతి కుగ్రామంలో సిపిఐ శాఖ ఏర్పాటు**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**చౌటుప్పల్, జనవరి 15, (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను పూర్తి చేస్తుందనే నమ్మకం తమకు ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని ప్రసాద్ హోటల్‌లో బుధవారం సామాన్యుడిలా కాఫీ తాగుతూ ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యం చేసిందని అన్నారు. ఈ ప్రభుత్వం ప్రాజెక్టుల పట్ల అనుకూలంగా ఉందని, అసెంబ్లీ సమావేశాలలో నల్లగొండ జిల్లాలోని ప్రాజెక్టులకు 1800 కోట్లు ప్రకటించిన విషయం తెలిసిందేనన్నారు. నక్కల గండి ప్రాజెక్టు ద్వారా కాలువలు పూర్తి చేసినట్లయితే ఈ ప్రాంతంలోని ఫ్లోరోసిస్ పీడిత గ్రామాలకు ఉపశమనం కలుగుతుందని, దేవరకొండ, మునుగోడు ప్రాంతాలు సస్యశ్యామలమవుతాయన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ తో పొత్తు గురించి విలేకరులు అడగగా ఆ విషయం కాంగ్రెస్ నాయకులపై ఆధారపడి ఉంటదని ఆయన బదులిచ్చారు. సిపిఐ పార్టీ శతవసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి కుగ్రామములో సిపిఐ శాఖను ఏర్పాటు చేయాలని పార్టీ జాతీయ సమితి పిలుపునిచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, సిపిఐ నాయకులు పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడత రామలింగం, టంగుటూరి రాములు,%బాూ% రెహమాన్, రొండి నరసింహ, తదితరులు ఉన్నారు.

## మాజీ ఎంపీ మంద జగన్నాథం చిత్రపటానికి పూలమాలలు, నివాళులు

**దివంగత నేత మాజీ ఎంపీ,మంద జగన్నాథం**

**కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం నింపిన గుత్తా సుఖేందర్ రెడ్డి**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, జనవరి 15.( వార్త వేదిక సూర్య):** ఇటీవల అనారోగ్యం కారణంగా స్వర్గస్థులైన మాజీ ఎంపీ, దివంగతనేత మంద జగన్నాథం కుటుంబ సభ్యులను తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పరామర్శించారు .



బుధవారం చంపాపెట్‌లోని వారి నివాసానికి వెళ్లి స్వర్గీయ నేత మంద జగన్నాథం చిత్రపటానికి పూలమాల వేసి గుత్తా సుఖేందర్ రెడ్డి నివాళులర్పించారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంపీగా తనతో పాటు పార్లమెంట్ లో మంద జగన్నాథం చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకొని బాధను వ్యక్తం చేసారు .మంద జగన్నాథం కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం నింపారు.

## బుడమర్లపల్లి మాజీ సర్పంచ్ మాతృమూర్తి సుశీలమ్మ మృతి

**పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించిన నల్లగొండ మాజీశాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, జనవరి 15. (వార్త వేదిక సూర్య):** కనగల్ మండలం బుడమర్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ నాయకులు కారింగు జానయ్య మాతృమూర్తి కారింగు సుశీల అనారోగ్యంతో బుధవారం మరణించినందున బుడమర్ల



పల్లి లోని వారి నివాసంలో నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి పార్థివ దేహాని కి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ,కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ లు.. వంగాల సహదేవ రెడ్డి, దోటి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు అయిత గోని యాదయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, సిపిఎం నాయకులు పాలడుగు నాగార్జున,మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, మెరుగు గోపి,కందుల లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీ ఉట్కూరు సందీప్ రెడ్డి మాజీ సర్పంచ్ లు పగిల్ల యాదయ్య, రామచంద్రు.జినుకుంట్ల నర్సింహా, నగేష్, దోమలపల్లి రామచంద్రు, సిరసాల కిషన్ తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# కాలుష్య కారక పరిశ్రమలపై, పరిశ్రమలకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

**సీఎంవో కార్యాలయం, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రిన్సిపల్ సెక్రెటరీలకు రైతుల ఫిర్యాదు**

**చౌటుప్పల్, జనవరి 15, (వార్తా వేదిక సూర్య):** కాలుష్య కారక పరిశ్రమలపై, ఆ పరిశ్రమలకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని రసాయన వ్యర్థాలు మూసి జలాలలో, పరిసర ప్రాంతాలలో పారబోయకుండా నివారించాలని కోరుతూ రైతు గుమ్మి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో బాధిత రైతులు బుధవారం సీఎంవో కార్యాలయం, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రిన్సిపల్ సెక్రెటరీ లకు ఫిర్యాదు చేశారు. శ్రీ జయ లాబరేటరీ పరిశ్రమ వద్ద గత నెల 10వ తేదీ, 23వ తేదీలలో శ్రీ జయ లాబరేటరీ పరిశ్రమలో అధికారులు తనిఖీలు నిర్వహించి, తనిఖీలను కంటిన్యూ చేయకుండా మధ్యలో 12 రోజులు సమయం ఇవ్వడం వల్ల పరిశ్రమ వారు చేసే కాలుష్యాన్ని గుర్తించకుండా ఉండుటకు పరిశ్రమకు సంబంధించిన రసాయన వ్యర్థాలు అన్నిటిని వాహనాల ద్వారా పరిశ్రమ నుండి బయటికి తరలించినారని, పరిశ్రమ యొక్క గేట్ రిజిస్టర్‌ను, సీసీ టీవీ ఫుటేజ్ ను స్వాధీనం చేసుకోని తనిఖీ చేయాలని ఫిర్యాదుదారులు కోరినప్పటికీ, పరిశ్రమ వారు చేసే కాలుష్యానికి ఆధారాలు లేకుండా ఉండటం కొరకు, పరిశ్రమ యాజమాన్యంతో అవగాహన కుదుర్చుకున్న అధికారులు ఈరోజు వరకు ఆధారాలు సేకరించలేదు. అంతమ్మగూడెం గ్రామ పరిసరాలలో ఉన్న హాజేలో లాబరేటరీ, బృందావన్ లాబరేటరీ, కెమిక్ లాబరేటరీ, శ్రీ జయ లాబరేటరీ తదితర పరిశ్రమలు విపరీతంగా కాలుష్యానికి పాల్పడుతున్నారని, రెండు మాసాల క్రితం ఫిర్యాదు చేసినప్పటికీ కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ ఈ రోజు వరకు పరిశ్రమలపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. బోరు బావులలోని నీటిలో ఎలక్ట్రికల్ కండక్టివిటీ 43వేలు, టీడీఎస్ 27 వేల పైగా పెరిగినప్పటికీ అధికారులు కాలుష్యాన్ని నియంత్రించడానికి చర్యలు తీసుకోవడం లేదు. కేవలం 6 నెలల కాలంలోనే రెండు పరిశ్రమల నుండి 100 కు పైగా ట్యాంకర్ల ద్వారా తరలించి వ్యర్థ రసాయనాలను మూసి పరివాహ ప్రాంతంలో వదిలేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. పిసిబి అధికారులు నిబంధనలు మేరకు రాష్ట్రంలో గల పరిశ్రమలలో ప్రతి సంవత్సరం సుమారు 60 వేలకు పైగా నమూనాలు సేకరించ వలసి ఉన్నప్పటికీ 10 శాతం కూడా సేకరించడం లేదు. తనిఖీకి వచ్చిన అధికారులకు ఒక పరిశ్రమ తనిఖీ చేయుటకు కనీసం నాలుగు నుండి 8 గంటల సమయం పడుతుంది, కానీ ఒకే అధికారి కేవలం ఒకే రోజులో నాలుగు ఐదు పరిశ్రమలలో తనిఖీలు నిర్వహించి వారి ఇష్ట రాజ్యాంగ నివేదికలు రాస్తున్నారు. రాష్ట్రంలో వేల సంఖ్యలో పరిశ్రమలు ఉన్నా అన్నింటిలో తనిఖీలు నిర్వహించుటకు కావలసిన సిబ్బంది పిసిబి కార్యాలయం నందు అందుబాటులో లేనప్పటికీ, పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన, పీసీబీ కార్యాలయము కేవలం పరిశ్రమలకు అనుమతులు జారీ చేయడానికి మాత్రమే పరిమితమైంది. పరిశ్రమలలో సర్ప్రైజ్ ఇన్స్పెక్షన్ చేయాల్సిన అధికారులు యాజమాన్యం వారికి ముందస్తు సమాచారం ఇస్తూ నామమాత్రపు తనిఖీలు చేసి ఈ రోజు వరకు ఏ పరిశ్రమపై చర్యలు తీసుకోలేదు. పిసిబి అధికారులు తనిఖీలు సక్రమంగా నిర్వహించి,



పరిశ్రమలపై ఫిర్యాదు చేస్తున్న రైతు దామోదర్ రెడ్డి

పారదర్శకంగా నివేదికలు రూపొందించి, పరిశ్రమలు చేయు కాలుష్యాన్ని అరికట్టినచో ఆరోగ్యం కొరకు ప్రజలు, ప్రభుత్వం చేసే ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. పరిశ్రమలపై చర్యలు తీసుకొనుటకు ఆధారాలు సేకరించుటలో భాగంగా లేబరేటరీ వారు ఇచ్చే నివేదికలు చాలా ముఖ్యమైనవి.

ఈ లాబరేటరీ అధికారులు పరిశ్రమల యాజమాన్యాలతో కుదిరిన అవగాహన మేరకు తప్పుడు నివేదికలు ఇస్తున్నారు. వాయు కాలుష్యాన్ని గుర్తించుటకు గ్రామ సమీపంలో కంటిన్యూస్ ఆమ్బియెంట్ ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని కోరుతూ ఆయా శాఖల కార్యాలయాలలో వినతి పత్రాలు అందజేశారు.

## సంక్రాంతి క్రీడా పోటీలు, విజేతలకు బహుమతులు

**చౌటుప్పల్, జనవరి 15, (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలంలోని కవితాపురం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించి యువతను ఏక తాటిపై తేవాలనే లక్ష్యంతో గ్రామ పెద్దల సహకారంతో ఖైతాపురం ప్రీమియర్ లీగ్ -3 క్రీడా పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి ఆరెంజ్ డ్రిల్లింగ్ టీం సభ్యులు సురేందర్ రెడ్డి, రెండోవ బహుమతి గోపి మహేష్ గౌడ్, టీం స్పాన్సర్లుగా గోపి ప్రభాకర్, లింగేశ్వర్ రెడ్డి, లింగస్వామి, ఉపేందర్ రెడ్డి, సుభాష్ చంద్రబోస్, షీల్డ్ దాతగా మధు సుధాన్ రెడ్డి, టెంట్ హౌస్ దాతగా కందకట్ల వెంకట్ రెడ్డి, గ్రౌండ్ కీలింగ్ దాతగా గుడ్డేటి ప్రవీణ్ సహకరించారు.
కెపిఎల్ -3 టోర్నమెంట్ మొదటి బహుమతిని 50,116/- రూ.లు ఈగల్ స్కాడ్ టీం స్పాన్సర్, టీం ప్లేయర్ లోకి అందజేయడం జరిగింది. అదే విధంగా రెండోవ బహుమతిగా రూ. 30,116 లు ఆర్ బీ స్ట్రైకర్ స్పాన్సర్ల టీం సభ్యులు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



**అనధికారికంగా విధులకు గుర్రంపోడు ప్రాథమిక వైద్యఆరోగ్య కేంద్ర సిబ్బంది గైర్హాజరు**

## సిబ్బంది మొత్తాన్ని ఉద్యోగాల నుండి తొలగింపు

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ, జనవరి 15.( వార్త వేదిక సూర్య):** ముందస్తు అనుమతి లేకుండా గుర్రంపోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది మొత్తానికి మొత్తం విధులకు గైర్హాజరు కావడంపై ఆగ్రహించిన జిల్లా కలెక్టర్ గుర్రంపోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది అందరిని ఉద్యోగం నుంచి



తొలగించడం, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులను విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగింది.బుధవారం ఆమె గుర్రంపోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ సందర్భంగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తో సహా ఎవరు విధులలో లేరు అందరూ విధులకు గైర్హాజరయ్యారు .ప్రభుత్వం బుధవారం ఎలాంటి సెలవును ప్రకటించనప్పటికీ బాధ్యత లేకుండా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మొత్తం ముందస్తు అనుమతి లేకుండా




విధులకు గైర్హాజరు కావడం సోచనియమని కలెక్టర్ అన్నారు.కాగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం హెల్త్ అధికారి హరిలాల్ మాత్రం ఉపనియామకంపై ఇతర చోట పనిచేస్తున్నారు.

కాంటాక్ట్ పద్ధతిపై పనిచేస్తున్న ఫార్మసిస్టు శ్యామ్, ల్యాబ్ టెక్నీషియన్ సంధ్య, డేటా ఎంట్రీ ఆపరేటర్ మాధవి, అటెండర్ శ్రీనివాస్, అటెండర్, అరుణ జ్యోతి, అటెండర్ ఎల్లమ్మ లను ప్రభుత్వ ఉద్యోగాల నుండి తొలగిస్తున్నట్లు తెలిపారు. అలాగే



అటెండర్ లక్ష్మీనారాయణ, ఫార్మసిస్ట్ భాగ్యమ్మ రెగ్యులర్ ఉద్యోగులను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.
ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యే ప్రతి ఉద్యోగిపై ఇలాంటి చర్యలే తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం, వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నప్పటికీ ప్రజల ఆరోగ్య సంక్షేమాన్ని గాలికి వదిలేసి సిబ్బంది మొత్తం గైర్హాజరు కావడం బాధాకరమని ,అందువల్లనే అందరినీ ఉద్యోగాల నుంచి తొలగించడం లేదా విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు.






## చెట్లే ప్రాణం ప్రగతికి సోపానం..

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, జనవరి 15.( వార్త వేదిక సూర్య):** పర్యావరణ పరిరక్షకులు క్లీన్ హోం- గ్రీన్ హోం ప్రోగ్రాం ఆర్గనైజర్ ఆదిమల్ల మణిరాజు సహ ఉపాధ్యాయులు జెడ్పిహెచ్ఎస్ ఏపీ లింగోటం ఆధ్వర్యంలో గతంలో 36వేల చెట్లు నాటి సంరక్షిస్తూ ప్రస్తుతం ఈ సంవత్సరంలో రోజు ఐదు పండ్ల మొక్కలు నాటాలని లక్ష్యంతో ఈరోజు 15 వ రోజు 10 పండ్ల మొక్కలు నల్గొండ లోని డ్రీమ్ హోమ్స్ కాలనీ వాసులతో కలిసి 10 పండ్ల మొక్కలు నాటనైనది. నాటిన ప్రతి మొక్కను ప్రజలే రక్షించే విధంగా ప్రణాళిక సిద్ధం చేయనైనది ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు రాయల శ్రీనివాస్ మాట్లాడుతూ అదిమల్ల మణి రాజు ఒకవైపు ఉపాధ్యాయ వృత్తి చేస్తూ మరోవైపు పర్యావరణ పరిరక్షణ కోసం గత 7 ఏడు సంవత్సరాల నుండి విరివిగా మొక్కలు నాటుతూ ఇప్పటి వరకు 36 వేల మొక్కలు నాటి సంరక్షిస్తూ, ఈ సంవత్సరం పక్షులు, జంతువులు,
మనుషుల కోసం ప్రతి రోజు 5 పండ్ల మొక్కలు నాటలని నిర్ణయించుకుని ముందుకు పోతున్న సందర్భంగా వారిని అభినందిస్తున్నాను ప్రతి ఒక్కరము మనిషికి ఒక మొక్క నాటి సంరక్షించాలనిన కాలనీవాసులను కోరినారు. అలాగే కాలనీ ప్రధాన కార్యదర్శి గంధ మల్ల లింగయ్య మాట్లాడుతూ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత మన జీవితం ప్రకృతితో మమేకమై ఉన్నందున ప్రతి ఒక్కరము మొక్కల నాటి సంరక్షించి స్వచ్ఛమైన వాతావరణ ఏర్పరచాలని, అప్పుడే అందరమూ ఆరోగ్యంగా సుఖ సంతోషాలతో ఆనందంగా జీవిస్తామనీ తెలియజేసినారు ఈ కార్యక్రమంలో తానీషా, గూడూరు జానకిరామిరెడ్డి, శేఖర్ రెడ్డి, నరేందర్ రెడ్డి , రాము రెడ్డి, శంకర్ , దర్శనం సువర్ణ ఏ పి ఎం, జెల్ల మోహన్ కుమార్, పిల్లలు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
గురువారం
16, జనవరి 2025




## మోగ్లీ 2025 నుంచి జాస్మిన్‌గా సాక్షి సాగర్

తన తొలి చిత్రం కలర్ ఫోటోతో జాతీయ అవార్డును గెలుచుకుని యంగెస్ట్ దర్శకుడిగా గుర్తింపు పొందిన సందీప్ రాజ్ మరో ఎమోషనల్ రిచ్ స్టోరీతో వస్తున్నారు. మోగ్లీ 2025 టైటిల్ తో రూపొందుతున్న ఈ చిత్రంలో యంగ్ ట్యాలెంటెడ్ రోషన్ కనకాల హీరోగా నటిస్తున్నారు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ కాంటెంపరరీ లవ్ స్టోరీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విజనరీ ప్రొడ్యూసర్ టి.జి. విశ్వ ప్రసాద్ , టీజీ కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా గ్రాండ్ గా లాంచ్ అయ్యింది. ఈ చిత్రంలో హీరోయిన్ గా డెబ్యూటెంట్ సాక్షి సాగర్ మదోల్కర్ నటిస్తున్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన మేకర్స్ జాస్మిన్ గా హీరోయిన్ సాక్షి సాగర్ మదోల్కర్ పాత్రని పరిచయం చేశారు. ఇంటెన్స్ అండ్ పవర్ ఫుల్ లుక్ లో త్రిశూలం పట్టుకొని ఆదిశక్తిగా కనిపించిన సాక్షి మదోల్కర్ ఫస్ట్ లుక్ అదిరిపోయింది. ఈ పోస్టర్ సినిమాలో ఆమె క్యారెక్టర్ పై చాలా క్యురియాసిటీని పెంచింది.

## "రాజా సాబ్" వచ్చేశాడు

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి రూపొందిస్తున్న క్రేజీ మూవీ "రాజా సాబ్". ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ లో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హారర్ జానర్ లో "రాజా సాబ్" సినిమాను దర్శకుడు మారుతి రూపొందిస్తుండటంతో ఈ సినిమా మీద అందరిలో క్యూరియాసిటీ ఏర్పడుతోంది. మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా "రాజా సాబ్" సినిమా నుంచి శుభాకాంక్షలు చెబుతూ కొత్త పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. పండుగ కళ కనిపిస్తున్న ఈ పోస్టర్ లో ప్రభాస్ లుక్ ఆకట్టుకుంటోంది. సూపర్ హిట్ సినిమాలు నిర్మిస్తున్న ప్రెస్టీజియస్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ "రాజా సాబ్" సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో ఎక్కడా రాజీపడకుండా గ్రాండ్ గా ప్రొడ్యూస్ చేస్తోంది. "రాజా సాబ్" సినిమాను అందరికీ గుర్తుండిపోయేలా రూపొందిస్తున్నారు దర్శకుడు మారుతి.



## మూడో షెడ్యూల్ షూటింగ్‌లో "కిల్లర్"

"శుక్ర", "మాటరాని మౌనమిది", "ఏ మాస్టర్ పీస్" వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్ దృష్టిని ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ "కిల్లర్" అనే సెన్సేషనల్ సై-ఫై యాక్షన్ థ్రిల్లర్ మూవీని రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన హీరోగా పాత్రలో నటిస్తుండటం విశేషం. జ్యోతి పూర్వజ్ హీరోయిన్ గా నటిస్తుండగా.. మరో ఇద్దరు హీరోలుగా విశాల్ రాజ్, గౌతమ్ యాక్ట్ చేస్తున్నారు. ఏయు అండ్ఐ మరియు మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థతో కలిసి థింక్ సినిమా బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు పూర్వాజ్ ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభరెడ్డి ఈ కొలాబ్రేషన్ లో నిర్మాణమవుతున్న రెండవ చిత్రమిది. "కిల్లర్" పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ మూవీ ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ లో ఉంది. ఈ సినిమా మూడో షెడ్యూల్ షూటింగ్ జరుపుకుంటోంది. ఈ షెడ్యూల్ లో లీడ్ ఆర్టిస్టులంతా పాల్గొంటున్నారు. సినిమాలోని కీలక సన్నివేశాలను ఈ తాజా షెడ్యూల్‌లో చిత్రీకరిస్తున్నారు.




## 'నారి నారి నడుమ మురారి'


చార్మింగ్ స్టార్ శర్వా 37వ మూవీ #శర్వా37, సామజవరగమన ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకత్వంలో చిత్రీకరణ జరుగుతోంది. అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్మెంట్స్ పై రామబ్రహ్మం సుంకర, అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ తో కలిసి నిర్మించిన ఈ చిత్రం జాయ్ ఫుల్ హిలేరియస్ రైడ్ గా ఉండబోతోంది. సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ చిత్రానికి 'నారీ నారీ నడుమ మురారి' అనే టైటిల్ రివిల్ చేశారు. గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఈ సినిమా ఫస్ట్ లుక్ ను లాంచ్ చేశారు. ఈ టైటిల్ సినిమా మెయిన్ బ్యాక్ డ్రాప్ ని తెలియజేస్తుంది. ఫస్ట్ లుక్ పోస్టర్ హీరో డైలామాని చూపిస్తుంది. సాక్షి వైద్య, సంయుక్త మధ్య శర్వా గందరగోళ పరిస్థితిలో చిక్కుకున్నట్లు కనిపిస్తుంది. పోస్టర్‌లో ఇద్దరు అమ్మాయి శర్వా చెవుల్లో అరవడం, అతను చెవులను మూసుకోవడం కనిపిస్తోంది. కాగితాలు ఎగురుతూ గందరగోళం, హ్యూమర్ ని యాడ్ చేస్తున్నాయి. ఈ సన్నివేశం ఒక లైటర్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ కోసం టోన్ ని సెట్ చేస్తుంది. శర్వా ట్రెండీ దుస్తులలో ఎట్రాక్టివ్ గా కనిపిస్తుండగా, సాక్షి వైద్య, సంయుక్త ఇద్దరూ మెరుస్తున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్ జాయ్ ఫుల్ వైబ్‌ను కనిపిస్తోంది, ఈ చిత్రం యువత, కుటుంబ ప్రేక్షకులను





## అబ్బాయి అమ్మాయిగా మాస్‌కా దాస్

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ అప్ కమింగ్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'లైలా'. ఈ సినిమా ఫస్ట్-లుక్ పోస్టర్ ఫస్ట్ సింగిల్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఈ చిత్రంలో విశ్వక్‌సేన్ అమ్మాయి- అబ్బాయిగా కనిపించనున్నారు. రామ్ నారాయణ్ దర్శకత్వంలో షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించిన ఈ మూవీ నుంచి ఇప్పటికే ను మోడల్ నిరిలీజ్ చేశారు. సంక్రాంతి సందర్భంగా, మేకర్స్ ఫీమేల్ లుక్ ని రిలీజ్ చేశారు. పోస్టర్‌లో విశ్వక్సేన్ అని గుర్తించడం కష్టం, ఎందుకంటే అతను అద్భుతమైన మేకప్ తో అచ్చు అమ్మాయిలా కనిపిస్తున్నారు చుట్టూ తిరుగుతున్న సీతాకోకచిలుకలు ఎగురుతూ, లైలా పెదవులపై వేలుతో నిశ్శబ్దాన్ని వ్యక్తపరిచే సింబాలిక్ ఫోజ్ లో కనిపిస్తుంది. పింక్ కలర్ థీమ్ అమ్మాయి ఎలిగెన్స్ ని జోడిస్తుంది. లైలా పాత్రలో విశ్వక్ సేన్ అద్భుతంగా ట్రాన్స్ ఫర్మేషన్ కావడం ఆకట్టుకుంటుంది. ఈ సినిమా టీజర్‌ను జనవరి 17న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.




## విజువల్ వండర్ "కుంభస్థలం"

ఏకెఎస్ ఫిలిమ్స్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెంబర్ 1 గా తెరకెక్కుతున్న చిత్రం కుంభస్థలం. రాకీ శర్మన్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు, అజార్ షైక్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. అజయ్ ఘోష్, అర్చన, దివి, బాహుబలి ప్రభాకర్, నాగ మహేష్, బలగం సంజయ్, చిత్రం శ్రీను, వెంకటేష్ ముమ్మిడి, వినోద్ కుమార్ ఆల్వ, దిల్ రమేష్ తదితరులు ఈ సినిమాలో నటిస్తున్నారు. డివైన్ మైతలజికల్ జానర్ లో తెరకెక్కుతున్న కుంభస్థలం సినిమా టైటిల్ పోస్టర్ ను సంక్రాంతి సందర్భంగా చిత్ర యూనిట్ విడుదల చేశారు. దాదాపు సగం వరకు షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమాను ఏప్రిల్ లో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. పుణె, ముంబై, అలీ బాగ్, మహాభళేశ్వర్, హైదరాబాద్ లలో అందమైన లొకేషన్స్ లో ఈ మూవీని షూట్ చెయ్యడం జరిగింది. గ్రాఫిక్స్, యానిమేషన్స్ , విఎఫ్ఎక్స్ ఈ సినిమాలో ప్రధానంగా హైలెట్ కాబోతున్నాయి. అందుకు ఎక్కడా రాజీ పడకుండా నిర్మాత అజార్ షేక్ నిర్మిస్తున్నారు. ఎమ్ ఎల్ రాజా సంగీతం అందిస్తున్న ఈ సినిమాకు శిరీష్ ప్రసాద్ ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు. దర్శకుడు రాకీ శర్మన్ కుంభస్థలం సినిమాను విజువల్ వండర్‌గా ఈ మూవీని చిత్రీకరిస్తున్నారు.

## 'ఘాటి' దేశీ రాజుగా విక్రమ్ ప్రభు



క్వీన్ అనుష్క శెట్టి, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన మోస్ట్ అవైటెడ్ మూవీ 'ఘాటి' గ్లింప్స్ లో ఇంటెన్స్ వైలెంట్ క్యారెక్టర్‌లో అందరినీ ఆశ్చర్యపరిచారు. అనుష్క పుట్టినరోజున విడుదలైన గ్లింప్స్ అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ చిత్రాన్ని యు.వి. క్రియేషన్స్ సమర్పణలో రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి నిర్మిస్తున్నారు. ఇది బ్లాక్ బస్టర్ వేదం విజయం తర్వాత అనుష్క, క్రిష్ కాంబినేషన్ లో వస్తున్న రెండో సినిమా, అలాగే యు.వి. క్రియేషన్స్‌తో అనుష్క కు నాల్గవ చిత్రం. ఈ చిత్రంలో తమిళ స్టార్ విక్రమ్ ప్రభు దేశీ రాజు అనే లీడ్ క్యారెక్టర్ ని పోషిస్తున్నాడు. ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మేకర్స్ అతని ఫస్ట్ లుక్, పాత్ర గ్లింప్స్ ని రిలీజ్ చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్ అతన్ని ఫెరోషియస్ అవతార్‌లో ప్రజెంట్ చేసింది. గ్లింప్స్ లో దట్టమైన అడవులు, కఠినమైన ఘాట్ ప్రాంతాల గుండా పోలీసులు విక్రమ్‌ను వెంబడిస్తున్నట్లు ప్రజెంట్ చేశారు. తరువాత అతను గూండాలతో ఇంటెన్స్ యాక్షన్ సీన్ ప్యాక్డ్ గా వున్నాయి. విక్రమ్, అనుష్క తమ బైక్‌లను పక్కపక్కనే నడుపుతూ, ఒకరినొకరు చూసి నవ్వుతూ, వారి పాత్రల మధ్య పవర్ ఫుల్ కెమిస్ట్రీని సూచిస్తూ లైటర్ రొమాంటిక్ టచ్‌తో గ్లింప్స్ ముగుస్తుంది. గ్లింప్స్ హై-ఆక్టేన్ యాక్షన్‌ను ప్రామిస్ చేయడమే కాకుండా, ఒక అద్భుతమైన ప్రేమకథని కూడా చూపుతోంది. ఈ గ్లింప్స్ చాలా ఇంపాక్ట్ ఫుల్ గా వుంది.

## కాంటెంపరరీ ఇష్యూతో 'సంతాన ప్రాప్తిరస్తు'

విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు". ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. అల్లు శిరీష్ హీరోగా "ఏబీసీడీ" సినిమా, రాజ్ తరుణ్ తో "అహ నా పెళ్లంట" అనే వెబ్ సిరీస్ రూపొందించిన దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్, ఎక్స్ ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా తెరకెక్కుతోంది. మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా ప్రేక్షకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో హీరో విక్రాంత్, హీరోయిన్ చాందినీ ఆకట్టుకుంటున్నారు. పోస్టర్ లో ప్రెగ్నెన్సీ కిట్ ఉండటం ఆసక్తికరంగా ఉంది. ఒక కాంటెంపరరీ ఇష్యూను కథలో చూపిస్తూ వినోదాత్మకంగా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు సంజీవ్ రెడ్డి. ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్న ఈ సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**